జీవిత చరిత్ర

వెంకటాద్రినాయుడు చరిత్రము

S.No: 395

Acc No: 25624

94

శ్రీమతేరామానుజాయనమః.

శ్రీ కరిగిరి వరదచరణ సరసిజమరంద పాన కుతూహలుండును
భాగవతకుల పయఃపారావార రాకాసుధాకరుండును
ప్రత్యక్షప్రహ్లాదుండును
అగు
శ్రీమాన్ - తిరువేంగడ రామానుజ జియ్యర్
ప్రభావము

No: 3915

అను

Acc. No: 25624

వేంకటాద్రిస్వామి చరిత్రము

ఇది
కో. తొలసిదాసువారి ప్రోత్సాహమువలన
సామినేని - రాజారావునాయనిచే
రచియింపఁబడి

చెన్నపురి
పత్తి- వేంకటనారాయణస్వామినాయనివారి
శ్రీనికేతనముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడియె.

1897

Copy-right Registered.

REGISTRAR ... 27 ... BOOKS

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీకరిగిరి వరదచరణ సరసిజమరంద పాన కుతూహలుండును
భాగవతకుల పయఃపారావార రాకాసుధాకరుండును
ప్రత్యక్షప్రహ్లాదుండును
అగు
శ్రీమాన్ - తిరువేంగడరామానుజ జియ్యర్
ప్రభావము
అను

వేంకటాద్రిస్వామి చరిత్రము

ఇది
కో. తోలసిదాసువారి ప్రోత్సాహమువలన
సామినేని - రాజారావునాయనిచే
రచియింపఁబడి

చెన్నపురి
పత్తి - వేంకటనారాయణస్వామినాయనివారి
నికేతన ముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడియె.

1897

Copy-right Registered.

ఈ చరిత్రము దచ్చుటచ్చుట నుండు కీర్తనలు శ్రీవేంకటాద్రి స్వామివారి కృతులని యెఱుంగునది.

OFFICE OF THE REGISTRAR OF BOOKS, MADRAS.
29 JUN 37



శుద్ధపత్రము.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
౧౦	౧౯	నిన్ను,	నీవు
౨౧	౧౪	ఛీఛీ	చీచీ
,,	౨౧	భూధరాదిప	భూధరాధిప
౨౨	౨౦	యినంబు	యువంబు
౨౫	౧౬	నాబిజ్ఞయు	నాబిజయు
౩౧	౮	యూ రామ	యారామ
౩౬	౧	మేని మెఱుంగు కాంతులు	మేనికాంతులు
౪౨	౨౦	తముంజేమియు	తమ్ముంజేమియు
౪౩	౧౧	గాత్రుండున్ను	[illegible]త్రుండును
౪౫	౧౯	భ్రిమంబును	సంభ్రమంబును
౫౦	౧౪	శ్రీరంగబున	శ్రీరంగంబున
	౧	తరాత్వ	తర్వాత

శ్రీరస్తు.

దేవతాప్రార్థనాదికము

శా॥ శ్రీలావణ్యనిధానగోపవనితా * వృత్తోరువక్షోజనా।
భ్యాలిప్తోరముతోహాయిజ్జెలఁగరాఁ * బ్రాణేశువీ
క్షించిన । త్త్యాలోలేక్షణమానమానిముఖప * ద్మం
బావలంద్రిప్పనె । న్నేలీలల్బచరించికేళిఁదనుపుం *
గృష్ణుంబ్రశంసించెదన్॥ ౧.

క॥ పాలయలుకలవెన్నుఁడుపద । ములనల్లననొత్తఁగ
ముసి*ముసినగవులతో । లలిఁగేఁగంటఁగనుంగొను।
గలుములజవరాలినెంతుఁ*గలుములొసంగన్॥ ౨.

సీ॥ హరునితేజంబున*నంజనాసతికిస
　　మీరణాంశమునజ*న్మించెనెవఁడు।
శైశవంబునబుభు*క్షాపీడితుండయి
　　ఫలమనిభాస్కరుఁ*బ్బట్టెనెవ్వఁడు।
శ్రీరాముపనిబూని*సింధువులంఘించి
　　సీతనుగనిలంకఁ*జెరిచెనెవఁడు।
పృథ్వీమునలక్ష్మణుం*డింద్రజిచేఁగూల
　　జీవప్రదానంబుఁ*జేసెనెవఁడు।
ధీరగంభీరగుణగణో*దారుఁడెవఁడు
　　సకలశాస్త్రపారంగత*చతురుఁడెవ్వఁ।
డతనిహనుమంతుబ్రహ్మచ*ర్యైకనిష్ఠు
　　సంతతంబునుమదినిధ్యా*నింతువేడ్క॥ 3.

కll చెన్నుగఁజేతనులమనుప। వెన్నునియానతినిభువిని*
వెల్లఁగొనినయా। పన్నిద్దఱాళువారుల।నెన్నిముదం
బునస్మరింతు*నిళయాళ్వారున్॥ ౪.

చll కరిగిరినాథదివ్యపద*కంజమరందముఁగ్రోలిచొక్కు-
చున్। నిరుపమభూషణంబులను*నీరజనాభునియాజ్ఞ
లోకులె। ల్లరుఁగడతేరునట్లుకమ*లాపతికర్పణసే
సినట్టిధీ। వరునిభజింతుభాగవత*పంకజమిత్రుని
వేంకటాద్రినిన్॥ ౫.


మll సకలామ్నాయకళావిశారదునిస*చ్చారిత్రుశ్రీనార
సిం। హకృపాపాత్రుఁబ్రశాంతునిన్ఫలదశై*కాహో
రయోగిన్బుధ। ప్రకరస్తుత్యునిఁబార్థసారథిగురుం*
బాపాటవీవహ్నిమా। మకహృత్సారసకర్ణికాస్థలినిసం*
భావింతునశ్రాంతమున్॥ ౬.

కll హరిభజనపరుఁడుధీరుఁడు। తరుణీవిముఖుండుతులసి*
దాసాఖ్యుఁడుసం। బరమునమన్మందిరమున। కరుదెం
చిమ్మృదుమధురోక్తు*లలరనిటులనెన్॥ ౭.

ఉత్సాహll భాగవతులుసంతసింప*భాష్యకారచరితమున్।
బాగుమీఱగద్యఫణితి*వ్రాసితివిఁకనాకుఁగా।
ధీగుణుండువేంకటాద్రి*దివ్యవైభవముమనో।
రాగమలరవచనసరణి*రచనసేయుమాయనన్॥

కll అనునాతనిపల్కులఁగై। కొనిముదమునవేంకటాద్రి*
గురువరుచరితన్। మునుపటిపున్నెముకతనన్। మును
కొంటిరచింపఁబూని*మోదలెట్టులనన్॥ ౮.

శ్రీ



శ్రీమతే రామానుజాయనమః.

శ్రీమాన్ - తిరువేంగడరామానుజజియ్యర్ ప్రభావము

అను

వేంకటాద్రిస్వామి చరిత్రము.

శ్రీలకుందానకంబై యలరారు నీభరతఖండంబున విలసిల్లు కృష్ణామండలంబునందు నల్లూరను నొకగ్రామం బుగలదు. అందు భారద్వాజగోత్రోద్భవుండగు వెంకయ్యయను నొక భూసురుండనారత నారాయణ పాదారవిందధ్యానాంతరంగుండై యుండు. ఆతని పూర్వజన్మ సుకృతంబీజన్మంబున ఫలించెనో యన నాతనికి నక్షయ సంవత్సర ఫాల్గుణశుద్ధ పౌర్ణమి సోమవాసరమున నొక పుత్రరత్నంబుద్భవిల్లె. వెంకయార్యుండంతకుం బూర్వంబునం దనూభవులంగలవాడయ్యు నాయర్భకుని ముఖ

కమలంబున విరాజిల్లు జ్ఞానతేజోవిశేషంబు నీక్షించియీ పుత్రుండు పుత్రశబ్దార్థ సార్థకోద్ధారకుండగునని యమందానంద కందళిత హృదయారవిందుండై జాతకర్మాది పుత్రోత్సవంబొనరించి, వేంకటాద్రియని నామమిడి, మిగుల గారాబముగాఁ బెనుచుచుండె. అంత నబ్బాలుండు బాలకలానిధికరణి నానాటికి నభివృద్ధినొంది పంచవయస్కుండై యుపనయనాదికంబులంబడసి యధ్యయనాదులంజేయుచురా, జాయమాన కాలభగవత్కటాక్ష విశేషంబున, నాతనిమనంబు శ్రీమన్నారాయణచరణ మననంబున గీలుకొనియె. అప్పటినుండి విద్యాపరిశ్రమంబున రుచితప్పి, భగవద్భక్తి రసైకపోషకమానసుండై, యాపల్లెనుండు నరసింహస్వామి సన్నిధానంబునకుంబోయి, యట్టినర్తనంబుఁజేయుచుఁ, బాడుచు, నాస్వామికి వివిధ కుసుమమాలికలంగట్టి సమర్పించుచు, మఱియుఁ దత్సన్నిధి కైంకర్యంబు లనేకంబులంగావింపుచునుండ, నాతనిపితృభ్రాతాదులదిగని, వీఁడు వెఱ్ఱిదాసరియగుచున్నవాఁడని, తమదారికింగొనిరా, సకలవిధ హితంబుల నడిపియు, బలిమినింబట్టికొట్టి యెన్నిదిట్టములంజేసియు, నాతండువినమి, చెడినవానిగాఁదలఁచియూసమానుకొనిరి.

అంతఁ గొంతకాలమునకుఁ దూర్పుదేశంబునుండి తూము నృసింహుండను నొక మహాభాగవతుండచ్చటి

కరుదెంచి, వేంకటాద్రి సకల సద్గుణంబులును భగవద్భ
క్తియునుదిలకించి, యితండొక యవతారమూర్తియని
యెఱింగి, యాతనితండ్రికిని, నన్నలకును—ఇతనిబుత్రి
భ్రాతృ సామాన్యభావంబున దలంచకుఁడు— ఈతండు
ప్రత్యక్ష ప్రహ్లాదుండని—ఎఱుంగఁదెల్పి, వేంకటాద్రికా
ళ్లకు గజ్జెలుకట్టి, తంబూరకరతాళంబుల నొసంగి, భజన
సేయుమని పురిగొల్ప, నా మహాత్ముండమందానందంబు
డెందంబున గ్రందుకొన, గంతులువేయుచుఁ బాడుచు
భజనచేసెను. అదిగనినవారందఱుడెందాలుగఱఁగి పర
మాత్మునియందు లీనంబులయ్యె. నాటనుండి యమ్మహా
భక్తుని జనులందఱు స్వామి భావంబున జూచుచు,
స్వామి, స్వామియని పిలువందొడంగిరి. ఇట్లు వేంక
టాద్రిస్వామి షోడశాబ్దవయస్కుండయ్యు, నిరంతరభక్తి
యోగాందూబద్ధపుండరీకాక్షభచేతస్కుండై తనతోడి
బాలురందొడ్కొని విజన స్థలంబునంజేరి, శ్రీనరహరినిం
బాడుచు నాడుచు సోలుచుఁదదేకధ్యానపరాయణాత్ముం
డగుచు—హా, శ్రీహరీ! అని పరవశుండగుచుఁ, దోడనే
నేస్తకాండ్రును, గరంబులుఁదట్టుచు—గోవింద—హరి
గోవింద—శ్రీగోవింద—అని భగవన్నామావళి నుడు
వనాతఁడానందింపుచు, నిశ్చేష్టితుండై యుండి, యంత
టతోడి బాలురనెల్లరను దగ్గరఁ గూర్చుండఁబెట్టుకొని,

పూర్వ్యంబు తనతోడి చెలికాండ్రకు జ్ఞానోపదేశంబుఁ జేసిన ప్రహ్లాదునింబోలె, నాత్మహితోపదేశంబుఁ జేయం దొడంగె.

మిత్రులారా! సకలవిధజంతు సంతానంబుకంటె మానుషజన్మంబు నొందుట కడుదుర్లభంబు. అందుఁ బురుషజన్మంబు పురాతన సుకృత పరిపాకంబునంగాని లభింపనేరదు. అట్టిమానవ జన్మంబునకు జీవితకాలంబు నూఱేడులై యుండు. అందు సగము నిద్రారూపంబున నిరర్థకంబైచను. తక్కిన సగము పూరింపరాని యత్యాశకులోనై బాల్యయౌవన వార్ధికావస్థలందగిలి క్రీడా సంభోగ దుఃఖాతిశయంబులచే నశించు. ఈ శతాబ్దజీవితకాలంబు భగవద్గుణానుభవ నిరతుండైనవానికి ముక్తి ఫలపర్యంతంబై సార్థకంబగు. కావున మనుజుండు హరి భజన పరాయణుండై మోక్షార్థంబు యత్నించుట యవశ్యకర్తవ్యంబు. మనవారనేకులట్టి పరమపురుషార్థంబునకై యొకింతయు యత్నింపక నిహలోక సుఖాభాసమాత్రంబగు దుఃఖంబులను మహాభోగంబులుగభ్రమించి సారహీనంబైన సంసారంబునం దగిలి కడునిడుములంగుడుచుచు నశించుచున్నవారు. మనుజులజ్ఞానముచే పృథివ్యప్తేజోవాయ్వాకాశ పంచభూతవికారిణామంబగు నీ దేహంబును తాము (ఆత్మ) గాభావించిః

దేహసంబంధంబైన భార్యాపుత్రాదివర్గంబును గృహకనకవాహనాదివస్తునిచయంబును, తమదిగా భావించి, మృతంబగు (నశించెడు) శరీరంబునకంటె, నమృతంబగు (నశించని) ఆత్మ వేఱైనయదియని యెఱుంగక విభ్రాంతులగుచున్నవారు. ఎప్పుడు జీవుఁడు (ఆత్మ) అట్టియజ్ఞానాంధమును జ్ఞానప్రభాకరోదయముచే నడంచునో, యప్పుడే సర్వవిధకర్మ విరహితుండై భగవత్ప్రాప్తి నొంది సుఖించును. తత్ప్రాప్తికి సాధనంబులగు నాచార్యాశ్రయణంబును, భాగవత సల్లాపంబును, భగవద్దివ్యమంగళ విగ్రహారాధనంబును, వాసుదేవ సంశ్లేషంబున నత్యంత వ్యామోహంబును, శ్రీమన్నారాయణ స్వరూపరూపగుణానుభవంబును, మొదలగు భాగవతధర్మంబులయందు రక్తిఁగలిగి, సకలాత్మలు జ్ఞానైకాకారంబుచే నేకరూపంబనియు, సమస్తచేతనాచేతన రూపప్రపంచంబు భగవదాత్మకంబనియు నిశ్చయించి, అరిషడ్వర్గంబులజయించి, ఇంద్రియంబులనడంచి, శరీరపాతపర్యంతరమీబిట్లువర్తించు మనుజుండు ముక్తినొందు. మఱియు నట్టి భాగవతుండు శ్రీనరహరి లీలావతార సౌందర్యగుణచేష్టితంబుల ననవరతంబు భావింపుచుఁ దత్భావనాప్రకర్షవిశేషంబున పులకితగాత్రుండును, నానందబాష్పధారాపూరిత నేత్రుండును గద్గదస్వరుండునునై శ్రీపుం

డరికాడ్సంకీర్తనంబు చేయుచునాడుచు, శ్రీహరీ, వాసుదేవా, పురుషోత్తమా, అని పేర్కొనుచు భక్తిరసార్ణవంబుననోలలాడుచు, బాలోన్మత్తపిశాచులవలెఁ జరించుచుండునని యుపదేశింప, వారునత్యంతానందంబు నొందినవారై, యమ్మహాత్ముని వెను వెంటందగిలి యెడతెగక భగవత్కాలక్షేప కుతూహలచేతస్కులై ప్రవర్తింపు చుండిరి.

తరువాతఁ గొంతకాలంబునకు వేంకటాద్రిస్వామి యెప్పటిచొప్పున భజనసేయుచుండుతటి శ్రీరఘురామమూర్తిభావన, భావంబున భావగతంబగుడు, తదవయవ సౌందర్య లావణ్య తారుణ్యా ద్యనుభవానందాంతఃకరణుండై యుండుతఱి, నామోహనాకారుండు తిరోహితుండయిన దద్విశ్లేషంబును సహింపనోపక, నంతరంగంబునంజింతిల్లి, శ్రీభద్రాచల రామభద్రునిం గనులారఁ జల్లఁగ సేవించకంగాని యీవియోగానలంబు చల్లారదనినిశ్చయించి, పితృభ్రాతృ మిత్రాదులకెఱింగింపకయే, యచ్చటికింబయనమై యొంటరిగ నారణ్యమార్గంబునం బడి నడిచినడిచి యచ్చటచ్చట పల్లెలయందు నిలచుచుఁ జనిచని మున్ముందఱ.——

ఏది సురాసుర గరుడ గంధర్వ కిన్నర కింపురుష విద్యాధర విహారయోగ్య కనకభూధరవరతపః ప్రభావ

పరిలబ్ధకుమార రత్నంబో, ఏయది నిజజనకవాక్పరిపాల నైకకార్యధూర్వహ దశరథకుమార శేఖర గహన పర్య టన శ్రమాపహారిణియై నెగడినదో, ఎయ్యదియల రఘు రామ వరప్రసాదంబున మేరువసుంధరాధర వల్లభునకు ప్పువిల్లి భద్రినామకరణీయంబై భాసితంబగుచున్నదో, ఎదిచిరకాలతపో సంపాదిత శ్రీసీతాలక్ష్మణ సమేత శ్రీరా మచంద్ర వాసస్థానంబై విలసిల్లెడునో, ఎద్ది యాధరాత లంబునకువైకుంఠస్థానంబున నిలచి తేజరిల్లుచున్నదియో, ధేనిందారసిల్లిన మాత్రాన పాపంబులెల్లడుల్లునో, ఎద్దా నిని ముక్తికాంతామణి సంగతికి నిధానంబని ముముక్షు వులు ప్రశంసింతురో, అట్టి భద్రపర్వతంబును నేత్రపర్వం బుగఁ గనుంగొని యత్యంతాద్భుతానంద హృదయుం డయ్యె.

అంతమన వేంకటాద్రిగురువరుండు భద్రాచలంబుఁ బ్రవేశించి కాలోచిత క్రియల నిర్వర్తించి స్వామిసందర్శ నార్థంబు సన్నిధిం బ్రవేశించి శ్రీసీతాలక్ష్మణ భరత శత్రు ఘ్న హనుమంత సమేత శ్రీరామభద్రునిం గనులలరసే వించి యానందించి, యటనర్చకులొసంగిన శ్రీపాదతీర్థ ప్రసాదంబుల స్వీకరించి ధన్యుండనైతిననియుప్పొంగుచు నాదాశరథిని నిట్లు పొగడందొడంగె.

కల్యాణి - చాపు తాళము.

పల్లవి.

శరణుశరణుశరణు శ్రీరామరామరామచంద్ర॥ శర.

అనుపల్లవి.

పరమపురుషయురగశయన-భక్తవరదభవవిదూర॥ శర.

చరణములు.

ఘనఘనాభదివ్యగాత్ర-గరుడగమనకంజనేత్ర।
వననిధిమదగర్వహరణ-వాసవార్చితసుచరణ॥ శర.
ఇనకులాంబుధిశశాంక-యిందువదనమందహాస।
కనకనిచయరుచిసుచేల-కలితకస్తూరిఫాల॥ శర.
భద్రశైలధామరామ-భద్రపట్టాభిరామ।
అద్రిజాపతివినుతయహల్యా-శాపహరణదివ్యచరణ॥ శర.

అంతటఁగొన్ని వాసరంబులట శ్రీరామచంద్ర భజన కుతూహలచేతస్కుండై యుండి, యాత్రరేయులొకకొం దఱు కాంచీపట్టణమునకు శ్రీవరదరాజ గరుడోత్సవార్థం బరుగుచుండ వారినిగలిసి యక్కాంచికింబోవ మనంబు వొడముటయు నమ్మహానుభావుండది భగవన్నేమనంబు గాఁదలంచి, శ్రీవరదా! వనజభవభవేంద్రాది సురలనేక వర్షంబులు తపంబుఁజేసి గానలేనినిన్ను, ననునతిహీనుని పాపిని భవత్సన్నిధానంబునకుం జేరఁదీసికొన యత్నించుట యపారకృపా విశేషంబునంగాక వేఱున్నదే, ఓ భక్తవత్సలా! దీనజనశరణ్యా! అని భగవంతుని బహు

భంగులం బేర్కొని కొనియాడుచు నానందింపుచు నాయాత్రికులతోడఁ బ్రయాణమై వెడలి వనంబులు, నదులు, పల్లెలు, మొదలగువాటినిదాటి నడచుచుఁగతిపయదినంబులకుఁ దన్మార్గగత తిరుమలనుదర్శించి, తదధీశు శ్రీవేంకటేశు నాపాదమస్తకంబుగేఁ బ్రత్యేకయవంబును జక్కఁగ మనంబునగీలించి సేవించి, తత్సేవారత జనిత పరమానంద రసార్ణవతరంగా భంగ రంగ న్మనోరథాంగుండై చొక్కి, యంతట శ్రీశేషాద్రివాసుని నిటులఁబ్రస్తుతించె.

ఆనందభైరవి - ఆది తాళము.

పల్లవి.

శేషాచలవాసా - శ్రీశ్రీనివాస - శేషాచలవాసా॥

అనుపల్లవి.

భాషాపతిసంభావితభావా॥ శేషా.

చరణములు.

నీరదనీలశరీరనిగమసంచార।
నిరుపమాకారసుధీర॥ శేషా.

కుండలీశశయనాండజవాహ వే।
దండరక్షక శ్రీపుండరీకాక్ష॥ శేషా.

వేంకటభూధరశిఖరసదనభవ।
పంకరహిత శ్రీవేంకటరమణా॥ శేషా.

అంతట నటనుండి తరలి విడువనినడకల నడిచి తొం డమండలంబుఁ బ్రవేశించి—ఏ పట్టణంబు ముక్తిదాయకంబులైన నగరంబు లేడింటం బ్రథమగణ్యంబై భాసిల్లెడునో, ఏ పురవరంబు వేగవతీనదీ రూపావిర్భూత భారతీ సతీ పరివృతవనోపవన విహారమాణ కీరశారికా కోలాహల సంకుల శోభితంబై విలసిల్లెడునో, ఏ నగరంబు కమలభవకృతక్రతు సాక్షాత్కృత శ్రీదేవరాజ మూర్తినివాస యోగ్యంబై రాజిల్లెడునో, ఏపుట భేదనంబు కృతైక వ్రతమాత్ర సహస్రవ్రత ఫలదాయకంబగుట సత్యవ్రత క్షేత్ర సార్థకాభిధానంబై విరాజిల్లెడునో—అట్టి కాంచి స్థానీయంబును నొకనాటి ప్రాతఃకాలంబున సమీపించి, శ్రీదేవరాజప్రాసాదగోపురంబును దవ్వుదవ్వులనుండికనుంగొని సాష్టాంగదండప్రణామం బాచరించి, వేగమే వేగవతికింజని స్నానాద్యనుష్ఠానంబులఁ దీర్చుకొని, యంతనత్యంత త్వరితగతిన్సన్నిధిం బ్రవేశించి, ముందఱ ధ్వజస్తంభమునకుఁ బునఃపునః ప్రణామంబు లాచరించి, ప్రాసాద ప్రదక్షిణముగ వేంచేసి యట శ్రీసేనేశుల సేవించి యంతట శ్రీరమావధూటిని దర్శించిచేమోడ్చి—ఓ లోకమాతా! ననుగన్నతల్లీ! కడుపాపియు నీచుండునునైన యీ నీకొమరుండిటవచ్చియున్నవాఁడు, వీనిం గరుణాతరంగిత వీక్షణంబుల నీక్షించి చేరఁదీయుమమ్మా—

అని యంతరంగవృత్తి బయల్పడ నా జగద్రక్షకుని ప్రార్థించి, తదనంతరంబు శ్రీపెరుందేవీసమేత శ్రీకరిగిరి నేతృవిలోకనానందముగవిలోకించి తత్సౌందర్య లావణ్య తారుణ్యంబులకు నానందోత్కర్ష కందళితాంతరంగుఁడై, పదంపడి ప్రత్యంగంబులను మిక్కిలిందడవు భావించి భావించి తత్సౌకుమార్యాది విలాసంబుల కత్యంతాశ్చర్య మానసుండై మహామోదంబుతో— ఓ పరంధామా ! ఓకరివరదా ! దీనరక్షకా ! శ్రీవరదా! నేనిన్ను బొగడనే పాటివాఁడను, చతుర్ముఖపంచముఖషణ్ముఖ సహస్రముఖులుగూడ నీవిట్టిడవనినిరూపణంబు సేయఁజాలక నలయుచున్నవారుగదా ! ఇంకనితరులనెన్న నేల ? ఓ జగన్మోహనాకారా! అని ససంభ్రమంబునదత్సేవారతిని ననిమేషస్థితింబొంది నేత్రంబులనుండి యానందబాష్పంబులు జాలింగలింపుచుండ గద్గదస్వనంబుతో—నామనోహరా! కమనీయచరణ కమలంబులంజిక్కి వీడ్వడనినాదృష్టిని, నీకఁగటితటి నలంకరించు నమేయ కనకాంబరంబున కేకరణిఁదెల్లును — కనకాంబరమున నాటుకొన్న నాఁదుచూడ్కిని, శ్రీవత్సలాంఛనంబునకే పగిదింజేరఁదిగుతు—శ్రీవత్సలాంఛనంబున బాదుకొన్న నానేత్రంబులను, లలిత బాహువుల కేక్రియవత ల్తును— బాహువులందగులొ్కనిన నావీక్షణంబులను లావణ్యనిధాన ముఖమండలమునకును,

నాసాధర నేత్రాలకాదులకు సేవధువున(గ్రిప్పం)బాలుదు, నని పరమానంద జనిత పులకితగాత్రుండును, నిమీలితనేత్రుండును నై నితర ప్రపంచమునంతయు మఱచియుండి, యంతట నెట్టకేలక మ్మహానుభావుండొకింత దెలివినొంది మనోజ్ఞగాన కౌశలంబుతోఁ గరతాళంబులనునయింపుచుండఁదంబూరమీటుచు నక్కరివరదుని నిట్లుప్రస్తుతించె.

ఆరభి - ఆదితాళము.

పల్లవి.

జయజయకరిరాద్వరదా-భవభయహరకామితఫలదా॥

అనుపల్లవి.

నీరదనీలశరీరా - క్షీరసాగరసమగంభీరా॥ జయ॥

చరణములు.

కుండలిపతిమృదుశయనా ఆ-ఖండలసన్నుతచరణా॥జయ॥
కాంచనమణిమయభూషా రా-త్రించరకులమదశోషా॥జ॥
జాంబూనదమయచేలా అరుణ-బింబాధరసుకపోలా॥ జ॥
పంకేరుహదళనయనా అక-లంకచంద్రసమవదనా॥ జ॥
భుజగవైరిఘనవాహా-అజసురనుతగుణసందోహా॥ జ॥
కాంచీపురవరసదనా పూర్వ-సంచితకలుషవిదళనా॥ జ॥

ఇట్లక్కరిగిరీశుని నుతియించి యంతటనుండి తదనుభవైశ్వర్యంబులందగిలి నిరంతరంబును గోత్రోత్తపూ

ప్రులంగూర్చిన మాలికలను శ్రీపెరుందేవి దేవరాజమూర్తు లకుసమర్పింపుచుఁ బిదప నట్లతరవనంబులనుండి పువ్వులం దెచ్చి స్వామికర్పించిన నది శాశ్వతకైంకర్యంబుగ జరుగ నేరదనియెంచి, యమ్మహాత్ముండచ్చట నవీనంబుగ నొక యుపవనంబు నిర్మించి యందు విరవాదులు జాదులు, మల్లెలు మొల్లలు, కురువకము మరువము, కురువేరు దవ నము పారిజాతము మున్నగుపూలచెట్లను పాదుకొలిపి పెంచిపాటింపుచునుండె. పదంపడి తత్సన్నిధాన పరిచా రకులుస్వామివారికి సమర్పించు చందన తాంబూలం బులు, తనకుఁదృప్తిగ లేకుంటంజేసి మృగమద ఘనసార కాశ్మీరాదులను మేళవించిన తానుగాసాధించిన శ్రీగం ధంబును, నేలకీలవంగ కస్తూరీకర్పూరాది పరిమళవస్తు జాలమిళితతాంబూలంబును, తద్దేవీదేవులకర్పించి య్యా నందింపుచుండు. మఱియుఁ దత్ప్రాస్థాదంబచ్చటచ్చట శిథిలంబైయుండ దానిం జక్కఁజేయింపఁబనివారిని తగు వారింగొని నెరవేర్పింపుచు, నచ్చటి బ్రాహ్మణబాలురను వేదాధ్యయనంబులఁ జేయునట్లొనరింపుచు, నయ్యాయి కైంకర్యంబులయందీడుబడుచు ననవరతంబుసలుపుచుసతి పింపుచు శ్రీకరిగిరిరాడ్వరదగానానందలోలుండై యుండె.

ఇవ్విధంబున, బ్రవర్తింపుచుండ, నొకానొకనాడు వేంకటాద్రిస్వామి సూర్యోదయాది పూర్వంబున జితు

చీఁకఁటిగనుండు తఱిని, వనంబున బూవులంగోయు చుండనొకపాము పాదతలంబునంగఱచి చుఱచుఱంజన, నమ్మహానుభావుండద్దానింజూచుచుఁ గిలకిలనగి యొంగాని యేమియుంజేయండయ్యె. మహాత్ములకిట్టివిని పాతములెల్ల లక్ష్యములోనిదిగాదుగదా? అంతనాధీరుఁడిఁకి మనకీ హేయంబై దుఃఖభాజనంబై నకాయంబు తొలంగుకాల ముప్రాప్తించెనని సంతసింపుచు, నిది శ్రీశరిగిరివరదుని కృపాఫలంబుగాఁబోలునని, బిఱీనవేగవతికింజని స్నానం బుసేసి ద్వాదశోర్ధ్వపుండ్రములందాల్చి, సన్నిధింబ్రవే శించిశ్రీదేవరాజమూర్తికిఁ బునఃపునః ప్రణామంబులాచ రించి, స్వామీ, నానోముఫలంబీడేఱె. దేవా! తావక కరుణాకటాక్షంబునాపైఁ బ్రసరిల్లి నను ధన్యుంగావించె, ఇఁకనే నీక్షుటిల సంస్కృతినినుండి యిడుములంబడనోప, శీఘ్రింబుగనన్ను నిత్యవిభూతికింగొనిపొమ్ము—అని పె క్కువిధంబుల వేడుకొని, యంతట శ్రీమన్నారాయ ణుండు తనస్వరూపానుగుణంబుగ నెట్టులొనరించునో, యదియేతనకు శ్రేయంబనియెంచి భజనసేయుచు నద్దేవ దేవుని నిట్లుస్తుతియింపఁదొడంగె.

శహాన-అటతాళము.

పల్లవి.

నాగరాజవరదన. న్నాదరింపరావాఘాథా॥

అనుపల్లవి.

భోగిభోగశయన శ్రీ-పుండరీకనయనా॥ నాగ॥

చరణములు.

తప్పులెన్న బోకుమా-యప్ప యొప్పులకుప్ప।
గొప్పదైవమని నిన్నే-కోరియున్న సుప్రసన్న॥ నాగ॥
ఇంచుకైన దయారాదేద-పంచశరజనకయ।
కించనుడ నన్ను నేల-వంచన చేయుట మేల॥ నాగ॥
దంతిగిరినివాసనా-చెంతరావదేర నీకు।
ఫంతమింత యేల భక్త-పాలకరుణాలవాల॥ నాగ॥

అట్లు సర్పము చేతఁ గరువంబడి యొకింతయుఁ గీడుఁ బొందక మహదానందముతో గంతులు వేయుచు దంతిగిరీశునినిట్లు గానము సేయునమ్మహాత్ముని జనులెల్ల రాశ్చర్యంబుగ విలోకించుచు ననేకవిధంబులుగ వినుతింపసాగిరి. విషధరవర్ణునిపదభక్తులకు విషధరువిషమొక విషయమే. అప్పుడొక కొందఱాసురపరికృతులయ్యది గనుంగొని యూర్వశీజాలక యాతని మోసపుచ్చి చెఱుపనుద్యోగించి వారవనితామణి నొక్కదానిం జీరి — భళీ! సుందరీ! నిన్నుఁ జూచినమాత్రాన మొక్కబంటి గూడ క్రిందుమీదై పోవఁడే. ఆహాహా! ఏమి, ఈ నీచతురత్వచాకచక్యములు-మేమన్ననో మా యెడ లెఱుంగకున్న వారము, నీ మృదుమధురవచనంబుల విన్న మహాకఠినహృదయుండగు య

ముండెనగిముండై నవశుండుగాకున్న నామాయభీష్టము నె
రవేర్పనీవొక్కతె వేలగినదానవు. అదినీకతిసులభము. వి
నుము. ఈకంచివరదరాజ సన్నిధానంబున నిత్యంబును
భజనసేయుచుండు వేంకటాద్రిభాగవతుని, నీకుకైవశం
బుచేసికొని కామాంధునిగఁ జేయవలయు. ఇంతియ.
దీన నీకుమిక్కిలి రొక్కముదిక్కును పేరుపెంపునుగలు
గును. అనఁగనాగణికచిఱునగవునగుచునిట్లనియె.

ప్రభువులారా! ఇది యొంతటిపని. ఈదీనికేనా యింత
సేపుచెప్పితిరి. కాయలాకులందిని, యినుపగోచులంగట్టి
కొని యేకాకులై యడవులం జరింపుచుండిన మహామహా
ఋషులెందఱు మాగోత్రజులగు దేవవేశ్యలవెనువెంటందఁ
గిలి చరించినవిషయంబులను మీరువినలేదా! అదియేల?
ఇటీవేళయాళ్వారులలో నొకరగు తొండరడిప్పొడియా
ళ్వారు శ్రీరంగంబున రంగనాథునకు మాలికాకైంకర్య
బొనరింపుచు నతివిరక్తచిత్తుండై యున్నవానిందిలకించి,
మాయక్కలు మధురవాణిదేవదేవులకు, నాతనివైరా
గ్యదృఢచిత్తంబులఁగూర్చి వాదుగలిగి, యాతని నేరును
గామమోహితునిగఁ జేయఁజాలరనినుడివినయప్పు య
గుమధురవాణిమాటలకుఁ జెలియలు దేవదేవి యొడంబ
డక, తానాఱుమాసంబులలో నావిరాగినివిటునిగఁ జే
యుదునన, నందునకు మధురవాణి— నీవట్లు సేసితివేని

నీకు బానిసనైనా వేశ్యావృత్తిని వదలెదనని నుడువగా, దేవదేవియు నట్లు నేసేయనైతి నేని నీకుదాసినై యుండెదనని పంతమాడి నాటనుండి ప్రయత్నంబుపూని కొన్ని దినంబులలో నాబ్రహ్మచారిని దన్వశముగఁ జేసికొని వెలంగిన మాచిన్నక్క దేవదేవికథను మీరెఱింగినయది యేకదా! వేయేల, రేపులోన నీయావనపువడుగును నావలపువలలం జిక్కించుకొని మీకాహ్లాదంబుఁబుట్టింపకున్న నేనొక వారాంగననే? అని తనప్రతాపమునంతయుఁ జెప్పికొని వారిచేఁ బసధనంబుఁ బడసి యాభోగముదియిరువునకుం జేరెను.

అంతనొకింత సేపునకంతఁ బద్మినీకాంతుండు పడమటి దిక్కునం జేరి మెల్లమెల్లన మఱుంగువడియె. పద్మినులును వంతఁబొంది ముఖంబుల నల్లనల్లన ముకుళించుకొనిరి. చక్రవాకబలాహాకాదిపక్షులదిగని తామినుమిగులఁ జింతిల్లుచు రోదనములతోఁ గూండ్లం జేరె. సహవాసులదుఃఖంబును జూచినమాత్రాన మిత్రులకు సంకటంబుదోపకున్నె. తరువాతతూర్పుదిక్కును దెల్లతెల్లన జేయుచు తారానాథుఁడగు చందమామపొడచూపె. ఇట్లుదయిం బైన చంద్రుండంతకంతకు విరాజమానుండై కువలయ కువలయనేత్రలకాహ్లాదంబునింపుచు, ఆకుటాంద్రగుండెలుఝల్లని దిగులొందఁ జేయుచు, శయ్యలపైఁ బడుకొని

చింతిరచుచుండు విరహిణులఁ దనవేడిమికినోర్వలేక తమ ప్రియులందలఁచితలఁచి వేఁడి బాష్పధారలు సెక్కులపై జార నుస్సురనుచుఁ బొరలునట్లొనరింపుచుఁ, జకోరంబులుదమయాఁకలి యెల్లం దీఱెనని యుప్పొంగునట్లు నిజ శిశిరకిరణంబులఁ గ్రోలింపుచు, దన్నుఁ జూచువారికి సంతోషంబుఁ గావింపుచు, క్షీరాబ్ధిశయనుండగు పుండరీకాక్షు నివడువన నాపింఛారఁబోసిన వెన్నెలయను పాలసముద్రమునందు నోలలాడుచు విహారంబు సలుపుచుండె. అప్పుడు విలాసినీవిలాసులును, గామినీకాముకులును రమణీరమణులును విటీవిటులును ననంగోత్సవకౌతుకాయత్తచిత్తులై విహారణంబులు సలుపుచు నానందింపుచుండిరి.

ఇది తమకు నదగిన సమయంబని యుల్లయాకుటిలమతులచేఁ బ్రేరితయైన వెలయాలు జలకంబులాడి చంద్రకావిపావడఁగట్టి పొన్ను జిగిబురుసావనిచీరధరియించి, జిలుగునల్లనిమహామల్ అవికఁదొడంగి, జవ్వాజిపునుఁగు మొదలగు వాసనద్రవ్యంబులనలంది, మేలుసొమ్ములనందొడిగిలుకొలిపి నుదుటఁగస్తూరితిలకంబువెట్టి కీల్జడవేసి జాజిపువ్వులంజుట్టి పరిమళోదారంబగు తాంబూలము సేయుచు, నలుగడలువాసనలు గుప్పునిగ్రమ్ముకొన వేంకటాద్రిస్వామి యనునికిపట్టువకుండరలి మేలివలి పెనరిగంచు

పైఁటాణీశాలువ మేలుముసుంగిడి మగరాలపంజరంబున
జెలరేఁగుఁ జెలువుకులుకానితత్తడియనుంగుచుట్టంబయి,
యొయ్యారపునడకలంజనిచనియటం జేరి, యత్తఱి ధ్యా
నపరాయణాత్ముండై కూర్చున్నవానింగాంచి స్తనకుంభ
ంబులును ఘనకటితటంబులును నటియింప, మొగమున
జిలునగువుగులకరింప, నొయ్యారంబుగ నమస్కృతిం
గావించి, నిజశృంగారచేష్టలను నేత్రభ్రూవిలాసాదులనుఁజ
మత్కారంబుగ నెఱపుచు సరసమృదూక్తులనాతనింబలు
కరించి వలపింపయత్నింప నతండద్దాని సొగసుందనమును
విలాసంబును దిలకించి, ఔరా! మున్నుమునులెల్లవారా
సహోయినయది యిటువంటి ప్రౌఢలంగనికాబోలునని
యెంచి యమ్మహాత్ముండు బిత్తీనలేచి తంబూరకరతాళం
బులంగైకొని శ్రీవరదుని సంకీర్తనంబు సేయుచు, నిజ
శరీరంబునుదూఱుచు—ఛీ-ఛీ ఓమనసా! మీసములపైఁ దే
నియంబోలిన యానిమిషసుఖంబునకాశపడిచెడి కృశింప
కుము. మలమూత్రశ్లేష్మపిత్తవాతమాంసాదిభూయిష్టంబై
చూచుటకుమాత్రము నేత్రపర్వంబుగ గోచరించుకాంతా
శరీరసౌందర్యంబులకు లొలుపోకు. నిత్యానందకరంబగు
శ్రీదేవరాజమూర్తి నిరుపమానరూపసౌందర్యలావణ్యా
దులంజిక్కి తత్కల్యాణగుణకీర్తనంబులం జొక్కి యానం
దింపుము— అనిపలుకుచు— శ్రీనాగభూధరాధిపభావన

భావమందుఁ దోఁచుమహదానందముతో, ఓవరదా, శ్రీవరదా, కరివరదా, గయరాదా, ననుమనుపు, అనియద్దేవదేవునిబహువిధంబులం గీర్తింపుచు తచ్ఛ్రీచరణారవిందమరందపానానందమత్తుఁడై గంతులువేయుచు భజనసేయు నాధీరాత్మునవలోకించి నిబ్బరపడియావడఁకుపడఁతి దిగులొంది యేమియుఁజేయునది లేక సాష్టాంగదండప్రణామంబులాచరించి వడవడవడంకుచు నడుగులు దడఁబడఁగడు వేగంబునఁజని నిజస్థానంబునకుఁజేరి, యామహాభాగవతునియెడఁదానపచారపడినహేతువుచే నిద్రపట్టకమనంబెఱియుచుండఁ బొరలుచుండెను.

తర్వాతఁ గొండొకసేపునకంతఁ దూర్పుదిక్కునఁ దళుక్కుతళుక్కుమని వేగురుఁజుక్కపొడిచె. అయ్యెడన గొక్కొరకోయనుకుక్కుటములరొదలు చెవులకుములుకలుంబోలెనాటఁ గాముకీకాముకులగుండెలు ఝల్లుమనియె. అంతట దిగంతములనందందఁ దనపంతముగొనసాగమి నలవెలయాలిమోము వెలవెలఁబోయిన చాడ్పున వెలవెలఁబొయ్యె. మఱియుఁజెట్టులచిట్టచివరకొమ్మలనుండి పులుగూలు కలకలధ్వనులతో నాహారార్థంబై వెడలందొడంగె. అప్పుడు దినకరుండు ప్రాక్దిక్తటంబున బొడచూపి నిజకరంబులు జలజాతంబులవిచ్చఁజేసి యుదయంబుమనోహరంబుగాఁ జూపి సకలమనుజహృత్సారసంబుల వికసిల్లఁజేసి వ్యాపిం

ణంబుం గావించె, ఇట్లు తెల్లవాఱుటయు నాకుటిలమతులు బిఱబిఱం జనుదెంచి భోగముచానిం గాంచి రాత్రి నీవు వెళ్లినవిషయ మేమియయ్యె ననియడుగుటయును, తాఁబోయి కావించిన చమత్కారవిభ్రమభ్రమణాది వివిధోపాయవిఫలంబును నాఘనుని వైరాగ్యాదిగుణంబులును నిజపరాభవంబును వారికిం దెలుప, వారును నాశ్చర్యభరితాంతఃకరణులై యయ్యోగివరుని కడకుం బోయి ప్రణమిల్లి క్షేమం బొందిచనిరి. ఆహా! మన వేంకటాద్రిస్వామి వారి జితేంద్రియత్వ మేమని చెప్పవచ్చు. సుజ్ఞాననిధియని విబుధులచేఁ బేర్కొనంబడు పరాశరమహర్షి దాశరాజకన్యం జూచినమాత్రాన జివురాకుబాకు దొరకు లోనుగాఁడే. అఖండతపఃప్రభావతిరస్కృతవిరించిన సృష్ట్యైకధూర్వహుండు గాధేయుండు మేనకావయోవిలాసంబులకుం జిక్కఁడె. మఱెందఱు సంయమీంద్రులిందుముఖుల బారిం బడిచెడరె. అట్టిదిట్టజడదారులే యిట్టులైరిగదా, వీరటు లుగ్గాకుండు టెంతయు నబ్బురంబు. ఇవ్విధంబున నాజితేంద్రియుండు సదా శ్రీసామజవరదచరణసరసిజమరందస్వాదనైకహృద్ద్విరేఫుండై చరింపుచుండఁ బరమకారుణికుండగు శ్రీవరదుండొకరేయి యాతనిస్వప్నంబునఁదోచి యిట్లనియె

భాగవతావతంసా! నిరంతరంబు మత్స్వరూపరూపగు ణాదుల ననుభవింపుచు మౌనవ్రతంబు ధరించుటకంటెం జేతనోజ్జీవనంబుం జేకూర్చుటయుత్తమంబు. కావుననీవు మత్కైంకర్యంబులయందన్వయించి ధనార్జనభోగాసక్తులైవర్తించు మనుజులకు నాయందు భక్తి పొడమునట్లు వారిని వశీకరించుటయే మదీయముఖోల్లాసహేతువగు. దీనికి నొకమార్గంబుం జెప్పెద వినుము. నానావిధరత్నంబులును కాంచనంబును సంగ్రహించి వైరముడి యొకటి రచియించి మాకు సమర్పింపుము. దానన్సకలజనులు తత్కైంకర్యంబునందన్వయించి యుజ్జీవింతురు. అని యా కమలభవభవేంద్రాదిసురవందితుండానతిచ్చి యంతర్హితుండగుడు, మెల్లన మేల్కొని యత్యంతానందసాగరుండై శ్రీమన్నారాయణు నానతిప్రకారంబు తత్కైంకర్యమును నెరవేర్పనిశ్చయించి చెన్నపుర్యాదిప్రదేశనివాసజనులం దత్కైంకర్యంబున నన్వయింపం జేయంగా వారును మిగుల భయభక్తులతో ధనంబొసగుచును ధనంబొసంగం జేయుచును, బంగారమును గుందనంబును నిచ్చుచును నిప్పించుచును, నానామణుల సమర్పించుచును సమర్పింపం జేయుచును, మఱియు నిర్విఘ్నంబుగ బలు దెఱంగులుగం బ్రవర్తిల్లిరి.

అట్లు మహోత్సాహానందంబుగ వైరముడియను రత్నమకుటంబునకు వలయుసామగ్రులను సంగ్రహించి

చక్కని పనితనపుమేటియగు నొక కంసాలవాని యొద్ద నావస్తువుల నొసంగి తాను దగ్గరయుండి పనిఁజేయింపు చుండ నొకానొక బ్రాహ్మణుం డాస్వామివారి కడకరు దెంచి యిటులఁబల్కె—స్వామీ! మహానుభావా! నాదు కూతురుముద్దరాలు నేటికి నాలుగురోజులనుండి ప్రసవ వేదనపడుచు నీళ్లాడక మిగుల బాధపడుచున్నయది. ఏమి సేయువారము. ఏ యుపాయంబును దోఁచలేదు. మీ పాదపద్మంబులే మాకు దిక్కనినమ్మి మిమ్ముఁజేరినాము. మమ్ముపాలముంచిన నీళ్లముంచిన మీయదియే భారము—అనినవాతండు, గర్భవేదనందొలఁగింప నేను దేవుఁడనా, లేక మంత్రసానినా, భగవంతునికటాక్షముచే జరుగవల యుంగాక యనిపలికి, అతికృపాళుండై శ్రీహరిని మనంబు నధ్యానించుచుఁ దులసీదళంబులొసంగి దీనినీకూతురికొ సంగుమని చెప్పిపుచ్చె. అంత న్యాయవనీసురుండతిసంతో షముతో వేవేగనింటికింజని యద్దానింగొమార్తెకునొ సంగనాబిడ్డయు నావారి ప్రియదళములను స్వీకరించిన కొలఁది నేపునకంత సుఖంబుగ నొక మొగబిడ్డనుంగని యెను. వారునుగడుసంతసిల్లి యాశిశువునకు వరదరా జని పేరిడి యతిగారాబముగఁ బెనిచిరి. అదిగని వినినజను లెల్లరు స్వామివారి మహత్త్వముఁగొనియాడసాగిరి—తద నంతరంబు తాఁజేయింపుచున్న వైరముడి నిర్విఘ్నముగ

ముగియుటయు స్థానిని బట్టణంబున నలుగడలును మంగళవాద్యంబులతో నూరేగించగా రత్నమయంబుగఁ బ్రజ్వరిల్లు నా వైరముడిని సమస్తజనులు నేత్రానందముగ సేవించి సంతోషాబ్ధినిమునింగి యమ్మహాత్ముని బొరిఁబొరింబొగడుచు భగవత్సంకీర్తనార్చనాదులయందీదుపడిరి. ఇట్లు శ్రీదేవరాజమూర్తి మనోభీష్టంబీడేరన్సకల జనులు జీవించునట్లు రత్నమకుటంబుఁజేయించి యకలంకభక్తిని సమర్పించెను. పదంపడి భూదేవినీళాదేవుల యానతిని నత్యద్భుతంబులగు మకుటంబుల రెంటినింజేయించి యాతల్లులకును సమర్పించి సేవించి యానందించె.

ఇప్పగిది శ్రీహరిగిరినాథ సేవానురక్తిందగిలి రాత్రింబవలు తత్కైంకర్యంబులుసేయుచు సదాగానలోలుండై యానందార్ణోరాశిం దేలుచుండు శ్రీవేంకటాద్రిస్వామి వారి స్వప్నంబున శ్రీవరదుండు మఱలం బ్రత్యక్షుండై యిట్లువచియించె—మోక్షేచ్ఛఁగల ముముక్షువునకు ముక్తిదాయకంబును నార్యానుష్ఠేయంబునునైన పంచసంస్కారంబునుంబడయుట యత్యంతావశ్యకర్తవ్యంబు. మీఱి యేనియ్యది వేదాధ్యయనునకు నుపనయనంబుఁబోలెను, బతివ్రతకుమాంగల్యాది ధారణంబుఁబోలిని, బ్రపన్ననకు ముఖ్యావశ్యకంబని యెఱుంగునది. కాఁబట్టి శీఘ్రముగ నయ్యదినీవు లభించుకొనవలయునని నియమించి యదృ

శ్యుండయ్యె. అంతనమ్మహానుభావుండు దిగ్గున మేల్కాంచి యచ్చెరువొందుచుండఁ దెల్లవారియగుటయునదంతయు నచ్చటి భాగవతులకుం దెలుప, వారునువిని యాశ్చర్యభరితాంతఃకరణులయి మహాసంతోషముతో వేంకటాద్రిస్వామినిందోడ్కొని శ్రీ అళగియమనవాళజియ్యరు కడకుంజని వారికయ్యుదంతంబుఁ దెలిపిన వారును నాశ్చర్యముంబొంది— ఆహా! శ్రీ తేవప్పెరుమాళ్ల కృపావిశేషంబీతని యెడ నింత యొప్పనేయని, సంతసించి మనవేంకటాద్రిస్వామివారికిఁ జక్రాంకణంబుసేసి— పుండ్రంబులఁ దాల్చి—దాస్యనామంబిడి—మంత్రమంత్రార్థంబుల నుపదేశించి — యాగవిధియగు తిరువారాధనక్రమంబును ననుగ్రహించిరి. ఇట్లమ్మహాత్ముండు సంపూరిత మనోరథుండై యాచార్యునకు సర్వాంగసంగతోర్వీతలంబగు దండప్రణామం బాచరించి వారిచే సెలవుంబడసి యురవునకుంజేరి యొప్పటిచొప్పున శ్రీవరదరాజ భజనానందైకలోలుండై యుండె.

అంతం గొండొక కాలం బనకు శ్రీమన్నారాయణుండు లోకరక్షణోత్సాహియై వెండియు వేంకటాద్రిస్వామి వారికలయందు శ్రీరంగనాథరూపంబుతోఁ దోఁచి మాకు పాండ్యరాజమకుటంబను నొక కిరీటంబుఁ జేయింపవలయునని నియమించి మఱుంగువడిన నాతండు మనంబున

సంభ్రమంబుఁ బొదల శ్రీ కావేరీతీరవాసుని కరుణాతిరే కంబు తనపై నింతయొప్పునేయని పరమానందహృదయుం డై, తత్కైంకర్యంబుఁ జేయ దొరకొని తన కుటుంబునకుఁ గావలసిన బంగారమును సంపాదించి యొమ్మెచ్చుచే యించి యది శ్రీరంగపురవరాధ్యక్షుని శిరంబునందిడికాని సరియగునదికానిది నిశ్చయింపలేమని శ్రీరంగనగరంబు నకుఁ గొందఱు భాగవతులతోఁగూడ ప్రయాణమైరి. అట్లు వెడలి పల్లెలు నూరులు నగరులు నేఱులును నతిక్రమించి చనిచని యొక్కనాఁడు లాల్‌కుడియను గ్రామంబునం జేరి యట సత్రంబుననుండ నా రేయి దొంగల సందడి మెండుగానుండఁ దాముదెచ్చిన మకుటపు యొమ్మెచ్చును గడుభద్రముఁ జేసి నిద్రఁబోక కాచిపెట్టియుండె. అంత నడికిరేయిని దొంగలు తాళ్లురువ్వం దొడంగిన నమ్మహాత్ముం డేమియును భయంపడక భగవంతుని ధ్యానింపుచుండె. అప్పుడు శ్రీరంగపురాధ్యక్షుం డొక పాళెగానివలె వేషముంబూని భటులుదివ్వెటీలంబట్టుకొని తోడనరాఁ బల్లఁకినెక్కి యాసత్రంబునకువిచ్చేసిన, నదిగని యాచోరులు నలుప్రక్కలం బాఱిరి. మన వేంకటాద్రిస్వామివారా ప్రభువుగారిని సుచితమర్యాదోక్తులం బహూకరించి—మిమ్ముల నా శ్రీరంగఁడు మాపాలటికింబంపెఁగాక, లేకున్న నీతస్కరుల బారింబడి యింతకుఁ జెడకుందుమె—అని పలుక

నా ప్రభుండు, మీరుభయంబుఁజెందక నిద్రింపవచ్చునని నుడువ వారందఱు నొడలుమఱచి నిద్రించిరి. అంతం దెల తెలవాఱుటయు వేంకటాద్రిస్వామి రాత్రివచ్చి తనభయంబును బోఁగొట్టిన ప్రభువరుని నచ్చటంగానక వారెందుబోయిరని యచ్చటి జనులనడుగ వారదివిని, యిది యేమిటి—పిత్తపుమాటలిగానున్నవి. ఇటప్రభు వెవ్వఁడుగిభు వెవ్వఁడు—మే మెఱుఁగమేయన, నమ్మహాత్ముండాశ్చర్యంబునొంది తలయూచి యయ్యదియల శ్రీరంగనిమాయగా నిశ్చయించి, యారేయి జరిగిన వృత్తాంతంబును నచ్చటి జనులకుఁదెలుప వారచ్చెరువంది యమ్మహాత్మునకు సాష్టాంగదండమొనర్చి క్షమింపవేడుకొని కైంకర్యార్థంబు వారిశక్త్యనుసారముగ ధనమర్పించి కృతార్థులైరి.

తరువాత మన వేంకటాద్రిగురువరుండచ్చటనుండి ప్రయాణమైనడచి మార్గమున నొకతోటనుంజేరి సమీపమున బ్రాహ్మణాగ్రహారంబు లేకుండుటంజేసి యుపవసించియుండె. అది తెలిసి యచ్చటి వనపాలురు—సామీ! మీరన్నముతినక యిట్లూరకుండవచ్చునా! అల్లదిగో—కొంతదూరమున నొకపల్లెయున్నది. అచ్చట బాపనవారి యిండ్లుగలవు. మీకన్నకబళముదొఱకును వెళ్ళుఁడు—అని నిర్బంధింప వల్లెయని యాభక్తవరుండు వారుజూపిన మార్గంబునబోయిపోయి పల్లెనేదియుంగానక యింకను

కాలాదుర్గంబుండునని తలంచి విసికి, మఱలుటకుయత్న పడుచు నచ్చటఁగొంతదూరంబున నొండొకయారామం బుగానంబడియె. అంతనవ్వనంబునుంగూర్చిపోవ—భాస్క రకరంబులకుదుర్గమంబును సంతత వసంతఋతు సూచిత పల్లవితకుసుమితలలిత సుగంధబంధురమాధవీమాలతీమ ల్లికాలతాశతాకీర్ణ రంజన్నికుంజ రంజితంబును, సాల రసాల హింతాలతమాల పూగ పున్నాగ మాతులుంగ లవంగలుంగ ఖర్జూరార్జునజంబుజంబీరాద్యనేకానంతాజ రాజరాజితంబును, దచ్ఛాఖిశాఖాంత ఫలరసాస్వాదనా మోదాయత్తచిత్త శుకశారికాప్రముఖవికిర నికరోల్లాస కలకల సంకులశోభితంబును, బాలరసాల కిసాలజాల భుక్తదర్పితోన్మాదావస్థాన్విత కలకంఠకంఠకుహూకార ధ్వానోద్దీపితంబును, నానావిధసూనవితాన మకరంద పానానందేందిందిర బృందఝంకారగానభాసురంబునునై మనంబున కాహ్లాదంబునునింపు నవ్వనంబుఁజొచ్చి తదీయ రామణీయకంబున కాశ్చర్యాయమాన మానసుండై, కలహంసచక్రవాక బలాహకాది జలపక్షికోలాహల స్ఫారితకమలాకరంబక్షి యుగ్మంబునకుఁ బండువుసేయ నానందింపుచు నందుఁగృతస్నాతుండై సంధ్యాద్యనుష్ఠానంబు లందీర్చికొని యటనొక నికుంజమునంజేరి యల్లనంబోలయుఁ జల్లనిగాలికి సుఖముగఁగూరుచుండి యావలనీవలం

గనుంగొన బ్రాహ్మణాగ్రహారంబు దృగ్గోచరంబగుడు న
చ్చటికరుగ నవ్వాలులు కడుసంతసముతో మధూకరం
బిడి గౌరవంబుగవీడ్కొల్పుటయు నమ్మహానుభావుండా
ప్రసాదమును సామికర్పణసేసి సాపడి, మఱలందొల్లింటి
తోటంకువిచ్చేసిన నవ్వనపాలురాశ్చర్యపడి— ఇదియేమి,
యింతత్వరలో వచ్చిటెట్లు ? మాబోంట్లకే యగ్రహార
మునుబోయిరాను జాముసేపుపట్టును— అని చెప్పిన నమ్మ
హాత్ముండు తాంబోయికనిన యూ రామశృంగారంబును న
చ్చటి కమనీయ కమలాకరంబును, నాప్రాంతపునగ్రహా
రంబును వర్ణించిచెప్పుటయు నదివిని వారు విస్మయచేత
స్కులై యొండొరుల మొగంబులంజూచుకొనుచు నట
వనంబునుగొలనునుగృహంబును లేకుండుటం దెలియుటం
జేసి—ఇది యీశ్వరమాయగా నోపునని యెంచి యవ్వన
పాలురు—సామీ ? మీరు మనుసులుగారు దేవుండు మీపైం
జాలంగలండు—అని భయభక్తులతో బ్రణమిల్లి పనివినిరి.

తదనంతరంబు మన వేంకటాద్రిగురువరుం డచ్చటనుండి
బయలువెడలి విడువని నడకలనడిచి మున్ముందఱ—ఉభయ
కావేరీ మధ్యస్థితంబును స్వయంవ్యక్తంబును శృంగారా
రామాంచితంబును సప్తప్రాకారగుప్తంబును సకలలోక
జేగీయమానంబునునగు శ్రీరంగంబును గనులారం గనుం
గొని సాష్టాంగదండప్రణామంబులొనర్చి వేవేగంగాలో

చిత క్రియలఁదీర్చుకొని రంగమందిరంబుఁబ్రవేశించి సర్వ జనశరణ్యు నానాగశయాను జక్కఁగ సేవించి యానందించి మనంబున మోదంబుప్పతిల్ల భజనసేయుచు నక్కావేటి రంగని నిట్లు పాడఁదొడంగె.

ఆనందభైరవి - అటతాళము.

పల్లవి.

కస్తూరిరంగయ్యకరుణింపవయ్య-సుస్థిరముగనమ్మితయ్య।

అనుపల్లవి.

నిస్తులవైభవహ స్తివరదపర-
వస్తువనుచునిన్నుబ్రస్తుతించెదనయ్య॥ కస్తూ॥

చరణములు.

ఘోరసంసారమహార్ణవమేరీతి-గొబ్బునదాఁటెదను।
సారసాక్షయే నేర్వమెన్నకన-
న్నేరీతిగాచెదో నీరదనిభగాత్ర॥ కస్తూ॥

కుమతినిమూఢునిగుణహీనునినన్ను-విమలునిజేయరాదా।
సుమశరజనకనీమహిమలెన్నగవశమె-
కమలభవాభవయమరేంద్రులకైన॥ కస్తూ॥

తీరైనకావేరితీరమునసుబ్రణవా-కారసౌధమునందునఁ।
గూరిమినెలకొన్నవారిజనాభనీ-
వాడనువీడనువేడుకతోడను॥ కస్తూ।

పదంపడి తీర్థశఠకోప తిరుత్తుళాయి మొదలగునవి స్వీకరించి శ్రీవైష్ణవబృందంబు పరివేష్టించియుండవారి ముందటఁదాఁదెచ్చిన వైరముడి యొప్పెచ్చును నునిచి శ్రీరంగనాథుండు తనకలందోఁచి యానతిచ్చిననేమనంబును నచ్చటిభాగవతులకు విన్నవించి, యమ్మకుటపునొప్పెచ్చును నర్చకులచే శ్రీరంగేశుని శిరంబునధరియింపఁజేయ నది యెంతయును పరిపడియుండ నచ్చటివారెల్ల రాశ్చర్యభరితాంతఃకరణులై తలయూఁచువారును, అహాహా యనువారును, శ్రీరంగశాయికీతనియెడనింత కృపారసంబొప్పనేయనువారును, నీతండెట్టిమహానుభావుండోయనువారునునై, మఱియు ననేకవిధంబులుగఁబలుకుచుండ, నప్పుడు భాగవతచంద్రుండును నాచార్యవర్యుండునునగ్రకంబాడ - అణ్ణస్వామివారు మన శ్రీవేంకటాద్రిస్వామివారింజూచి— సాధుజనవర్యా!, మీ మహత్త్వంబేమని కొండాడువారము, కమలభవభవేంద్రాది బృందారకులకలభ్యమనిపదంబు మీకతిసులభంబుగఁజేకూఱె. ఈ శ్రీరంగధామవైభవంబత్యంతాద్భుతంబు, దాని నిన్ననన్నలువకును జెలువత్తేనికైన నలవియగునె. అయిననయ్యాఖ్యానంబు వినెడువారికిని నుడువెడువారికి నత్యంత పుణ్యప్రదంబగుట నా యెఱింగినయంత మీకు విన్నవించెదనని యిట్లులనియె.

మున్ను కల్పాదిని నెల్లెడలను జలమయంబై యుండ శ్రీవటపత్రశయనుండు నిజనాభితామరసంబున నలినగర్భుం బుట్టింప నాచతురాననుండు నాల్గు వేదసారంబుల నవైకుంఠనాథుని కృపావిశేషంబున నధిగమించి, శబ్దానుసారియై ప్రపంచమంతయు సృజియించి దేవేంద్రాది పదంబులు నాత్మీయపదంబును జిరకాలాధికారమాత్రంబని నిశ్చయించి విషణ్ణుండై మోక్షైకాపేక్షుండై తత్ప్రాప్యమునకుఁ బరమపురుషపదపద్మోపాసనయే మార్గంబగుట వేదాంతసరణిం దెలిసి క్షీరసాగరతటంబున దపంబొనర్చె. అంత నిందిరారమణుం డతనితపంబునకు మెచ్చి మూర్తరూపంబున వచ్చి వరమడుగుమనుటయు నాతండు-పరమేశ్వర! భవద్దివ్యావతారంబులను నుపనిషద్వేద్యపరమగోప్యదివ్యమైన సర్గైకరూపంబును జూపి, నన్ను గృతార్థునిగఁ జేయుమని ప్రార్థింప నాభక్తవత్సలుం డిట్లనియె. ఓ కమలాసన! భవదర్థితంబగు రూపంబు వీక్షింప ముముక్షువులకుంగాక భవాదృశబద్ధులకు దుర్లభంబగు,-నైనను గరుణాతిరేకంబున నట్టిరూపంబును నవతారముఖంబున నీకుఁ జూపువాఁడ దానిలంభించుకొన నీకు మంత్రరాజంబొండొసంగెదఁ జేకొనుమని శ్రీమదష్టాక్షరీమంత్రంబు నుపదేశించి తదనుష్ఠానార్థ స్వరూపానుభావాదులం దేటపడ నానతిచ్చి యక్కపట కమఠరూపుం

డంతర్హితుండయ్యె. అంతట నక్కాంచనగర్భుండు త
న్మంత్రానుష్ఠానపరుండై కొండొక కాలంబు తపంబుసే
యఁ దత్ఫలరూపంబై యప్పారావారమధ్యంబున– సహ
స్రముఖఫణీంద్రకరావలంబిత దివ్యాతపత్రంబు దేజరిల్లు
చుండ, చంద్రభాస్కరహస్తచలన్మణిమయ చామరం
బులు విరాజిల్లుచుండ, విష్వక్సేనకరధృతవేత్రంబుభయ
విభూతికార్య నిర్వాహకత్వంబు నిరూఢింపుచుండ, నంద
సునందాది పరిజనంబులొయ్యన బరిచర్యసలుపుచుండ,
కిన్నరగంధర్వాది దేవతాగానంబు గేయంబగుచుండ,
సనకసనందాది జయజయశబ్దంబులు బోరనమ్రోగుచుం
డ నత్యంత తేజోమయంబై శ్రీరంగధామంబు నేత్రపర్వం
బుగఁ బొడగట్టె. అప్పుడప్పద్మసంభవుఁడు భయంబును
నద్భుతంబును హర్షంబునుమనంబున ముప్పిరిగొనుచుండ
నక్కమలాపతిభటుండు సునందుఁడుడగ్గఱవచ్చి—కమ
లాసనా ! నీతపఃఫలంబుఫలించె, శ్రీరంగాభిధేయసనా
థంబీవిమానంబును బ్రణవమయంబుగా నెఱుంగుము.
ఇందుఁ బ్రణవప్రతిపాదకుండగు శ్రీరమారమణుండున్న
వాఁడు. ఈ రంగేశ్వరుని సేవించి కృతార్థివికమ్ము– అని
సునందుఁడాదేశింప విరించ నుండమందా నంద కందళి
తాంతరంగుఁడై లక్షణోక్తంబుగ నా శ్రీరంగధామంబు
నకుఁ జతుః ప్రదక్షిణంబులుసేసి తద్దివ్యవిమానగర్భంబున

నీలనీరదంబుల నిందసేయంజాలునిగనిగపుమేనిమెఱుంగు కాంతులు మెఱయఁ, దామరపూ ఱేకుల తీరును డిందుప ఱచు విశాలములైన నేత్రంబులఁ గరుణారసంబొలుక, నిందుబింబంబునఁదంబుఁ దృణీకరించు ముద్దులమొగంబు నఁజిఱునగవొలయ, జిలుగు బంగారు దుప్పటిగట్టి, వివిధ మణిమయభూషణంబులుధరియించి యెడమకరంబు జాను పర్యంతంబుసాచి కుడిహస్తముం దలాడగ శిరంబు క్రింద నుంచుకొని యొత్తిగిలపరుండియుండు శ్రీరంగనాథుని దివ్యమంగళ విగ్రహంబును గనులలర సేవించి వినుతించి పులకకలికాకంచుకితాంగుండును సానందబాష్పతరంగిత నయనాపాంగుడునునై పునఃపునః ప్రణామంబులొనరించి నిలుచున్న నలువంగనుంగొని శ్రీరంగనాయకుండిట్లనియె.

వత్సా! భవదుదారతపఃఫలంబనగుచు నిట్లవతరించి నాడను. నీ దుస్తవంబునకుఁ గడుసంతసిల్లితి. త్వావకా భీష్టంబెయ్యదియో వేడి కోఁదగుననుటయు నబ్భారతీ నాథుండుప్పొంగుచు—దేవా! అభీష్టంబన్న వేరున్న దే? అత్యంతమనోహరంబగు నీదివ్యరూపంబుతోడ ననవరతం బు నాకు సేవయొసంగుచు నిట నిలచియుండటయే మన్మ నోరథం బీడేరఁజేయుట యనుటయు, నమ్ముకుందుఁడు మోమున జిఱునగువల్లనల్లన నొలయ, నుష్మద్భావంబె ఱింగియేకదా యిట్టి దివ్యభవనంబుతోడ నవతరించితి.

అదియునుంగాక మీఁదటి యవతారంబులకెల్ల నిదియాది
షంబని యెఱుంగునది. స్వయంవిగ్రహుండనైన నన్నుం
గృహదైవతంబుగా ననుదినంబు పాంచరాత్రవిధిగా ధ్యా
నించితేని ద్విపరార్ధకాలాంతంబున మోక్షంబును బొందు
దువన, నాచతురాననుండు హర్షించి నిజస్థానంబైనబ్రహ్మ
లోకంబున విరజానదీతీరంబున నద్దివ్యధామంబుఁ బ్రతిష్ఠిం
చియహరహంబు యుక్తవిధిం బూజలొనరింపుచుండె.

ఇలాకాంతా కంఠహారనాయకమణి న్విడంబింపుచు
సాకేతపురవరంబొండు విరాజిలుచుండు. అద్దానికి వైష్ణ
వాగ్రేసరుం డిక్ష్వాకుప్రభువతంసుం డొడయుండై యుం
డు. ఆప్రపన్నుండిందిరారమణు ననవరతంబు భావంబున
మోక్షైకసాధనాయత్త చిత్తుండై ధ్యానింపుచుండు.
అమ్మహానుభావుండు తనతండ్రియుఁదాతయు నైన వైవ
స్వతభాస్వంతులు బ్రహ్మలోకంబునకుఁబోయి యట రంగే
శుంగొలిచి ముక్తింబడసిరని యెఱింగి తనకట్టి మహ
త్త్వంబులేమిం జింతిల్లి, నిజతపఃప్రభావంబునంజేసి యా
శ్రీరంగవిభుని నీధరణీతలంబునకుం దెచ్చెదనని సంక
ల్పించి బహుకాలంబు తపంబొనరింపుచుండె. అదిగని
కమలభవుండు భయపడి యతిదీనవదనుండై రంగనాథుని
కెఱిఁగింప, నాజగదాధారుం డాశ్రితవాత్సల్యుండగుట
నన్నలువకిట్లనియె. వత్సా! నాకును నిలాతలంబున

గొంటికాలంబు నివసించియుండుటకు మనంబుగలదు. సూర్యవంశనరేంద్రులచే బహుయుగంబులు బూజలుం గొని పదంపడి యుభయకావేరీ మధ్యస్థ చంద్రపుష్కరణీతటంబున సప్తమన్వంతరంబులుండి కల్పాంతసమయంబున గ్రమ్మఱ నిచ్చటికేతెంచి నీకు మోక్షంబు సాధించి యస్మదీయధామంబుతోడఁ బరమపదంబునకుం జనుదు. మఱియు నేను భూలోకవాసుఁడనైయుండుతఱి నీచేత్రికాలపూజనంబులఁ దప్పకగొనుచుండుదు. దీనన్నికు వగవంబనిలేదు. సంతసంబుతో నిక్ష్వాకునరేంద్రచంద్రునకు నన్ను దత్తఱంబ సమర్పింపుమని సుడువుటయు నాతణ్డిమాలి యేమిసేయునదిలేక హంసవాహనారూఢుండై దేవేంద్రాది సురవర్గ జయజయరావంబులెల్లెడలం గ్రందుకొన గరుడస్కంధబంధురంబైన శ్రీరంగధామంబును ధరణీతలంబునకుం గొనివచ్చి యిక్ష్వాకుక్ష్మాధీశునకు సమర్పించె. అమ్మహీశపుంగవుండద్దివ్యవిమానంబును మహోత్సవంబుతో నిజరాజధానికిఁ గొంపోయి తమసాసరయూనదుల మధ్యప్రదేశంబున స్థాపించి యుక్తనిధిని సాధింపుచుండె. అంతఁ దద్వంశస్థులెల్లరుఁ దత్పూజాపరాయణులై భజింపుచుండఁ బంచమత్రేతాయుగకాలంబున దత్కులావతీర్ణుండగు దశరథావనీశుండు పుత్రార్థియై యశ్వమేధయాగంబు సేయుతఱి, ననేకరాజన్యులచ్చ

టికివచ్చియుండ వారిలోఁ జోలభూపాలుండు ధర్మవర్మా భిధేయుండు దశరథేశ్వరైశ్వర్యంబు శ్రీరంగమందిరార్చ నైకహేతుకంబుగా నిశ్చయించి, నిజపురికే తెంచి తాఁ దపంబొనరించి యిహపరశ్రేయోఫలంబగు నారంగధా మంబును బొందందలంచి చంద్రపుష్కరణీతటంబున దపో నిష్ఠుండై నిలచె. అదిగని యచ్చటి ఋషులతనికడ కరుగు దెంచి - రాజేంద్రా! నీవు శ్రీరంగంబునునిచ్చటకుఁదెచ్చు టకై తపంబు సేయుట యనావశ్యకంబు, అయ్యది తనంతన యిటకరుదెంచు, మున్ను వ్యాఘ్రాసురుండీప్రాంతపు ము నులను భాధింపుచుండ శ్రీరమామనోహరుం డద్దనుజుం గూల్చి యాసంయమీంద్రుల కాహ్లాదంబుఁబుట్టింప, వారు ను బ్రణామార్చనాదుల నభ్భగవంతునిం బ్రీతుంగావించి, నిత్యంబిట్లు యిచ్చటఁ బూజాదులంగొనవలయునని ప్రా ర్థింపనద్దేవదేవుండిట్లానతిచ్చె. మునీంద్రులార! అంబుజా తాన్వవాయమందు నేను దశరథచక్రవర్తికిఁ బుత్రుఁడనై జన్మించి సకలలోక కంటకుండగు రావణుం బరిమార్చి తదనుజుండును మద్భక్తుండునునగు విభీషణునకుఁ గరు ణాతిరేకంబున మన్మందిరంబగు శ్రీరంగంబునొసంగుదు. ఆదానవాగ్రేసరుండు మదీయధామంబును దీసికొనిపో వుచుండుతఱి, నీచంద్రపుష్కరణీ తీరంబుననిలచెద. అప్పు డు మీకోరికతీరునని పలికి సుతగుణంబులు గొల్చువ నిజ

స్థానంబునకరిగె. కావున, నవ్విభీషణుండు శ్రీరంగధామ మందిరంబును నిచ్చటకుఁ గొని తెచ్చినప్పుడా నీకు విన్నవించెదమని చెప్ప, నాధర్మవర్మ ప్రమోదభరితమానసుండై శ్రీరంగధామునమాగమ ప్రతీక్షాపరుండై రాజ్యంబు సేయుచుండె.

తర్వాత కొండొకకాలంబయినను శ్రీదశరథరాముండు దశవదనుం దునుమాడి నిజదేశంబునకేతెంచి యశ్వమేధయాగంబొనరించి భూసురేంద్ర నరేంద్ర దానవేంద్ర వానరేంద్రుల సన్మానించి బహూకరించునపుడు విభీషణునకు శ్రీరంగధామునిఁ బొసంగి వీడ్కొల్పుట యా సాధ్వీరుండత్యంత సంతోషంబుతో దానిం దలందాల్చికొని స్వదేశాభిముఖుండై పోవుచుండి మార్గాంతరంబునఁ బరమపవిత్రంబగు భగవదారాధనం బొనర్పమనంబొడమ నట్టియెడ నిడఁ దిగి కావేరిగర్భస్థ చంద్రపుష్కరిణీతటంబున శ్రీరంగమందిరంబునుడించెను. అది చూచి యచ్చటిమునులు మిగుల సంతసిల్లుచు నావృత్తాంతమును ధర్మవర్మ వసుధేశునకెఱింగింప నాతండును వేవేగఁజనుదెంచి విభీషణున కాతిథ్యంబొసంగి సన్మానించి - మహానుభావా! నీవు దానవమాత్రుండవేకాని పరికింప నీశాంతిదాంత్యాదిగుణంబు లెరికింగలవు? నిన్ను గొండాడ నేనేపాటివాఁడను. ఏనొకవిన్నపంబు సేయఁ

గోరియున్నవాఁడ గావున నీవిచ్చట శ్రీరంగధామంబు తోఁగూడ నిలచియుండి తత్క్రియలు ముగింపించి నన్ను గృతార్థునిగఁజేయవలయునని ప్రార్థింప, నమ్మహాత్ముండి య్యకొని యందుండి తద్యాగానంతరంబు లంకాప్రయాణోన్ముఖుండై శ్రీరంగంబును నచ్చటినుండి లేవనెత్త నది గదలమికి నత్యంత భయాశ్చర్యవ్యాప్తుడయ్యుండై పరితపించుచుండ శ్రీరంగనాయకుండల్లన నిట్లులనియె.

వత్సా! నేనీప్రదేశంబుననుండి కదలకుండుటకుఁ గారణం బొండుగలదు. దానిం దెల్పెదవినుము. తొల్లి విశ్వావసుండను గంధర్వపతి యనంతపద్మనాభ దేవునిం బ్రబోధితుం జేయుపొంటె దక్షిణసముద్రతీరంబునకుం బోవుచు మధ్యవింధ్యాచలపాదప్రశస్తలను గనుంగొని యేకనమస్కారంబుఁ జేయుఁడు, నాఁడు తెల్లయు నచ్చె మోడ్పును దనకు తప్పకుఁగాభావించి యహంకరించి యొండొరులు తగవు వెట్టికొనుచుండఁ బదంపడి కొంతకాలంబునకతం డాత్రోవ నేతెంచి మఱల మ్రొక్కుడు నానదులు, నీవుమ్రొక్కినది యిందెవ్వరికని యడుగుటయు నమ్మహానుభావుండు—ఎల్లనదులయందు మేటిరొప్పతరయొ యటియ నాదుమ్రొక్కును జేకొనునది యనిపలికి యథేచ్ఛంజనియె. అంతటఁ దొంటికంటె వారికి వివాదంబు పెరిగి బహుకాలానంతరంబున కద్ది

గంగా కావేరులకుం దప్పనితరుల కెల్లనడంగె. అవ్వి ధంబున సయ్యురువురికి మాత్రమా జగడంబునిలిచియుండి కడకు కమలాసనుని కడకుంబోయి వారిరువురిలో నధి కంబెవ్వరనియడుగుటయు, నాచతురాననుండు శ్రీవిష్ణు పదజయగు జాహ్నవిం బేర్కొనుటయు నాసహ్యాజయగు కావేరి కడుదుఃఖాక్రాంత స్వాంతయయ్యును దెంపు దాటెరిచి నన్నుగూర్చి బహుకాలంబు ఘోరతపంబుస లిపి, నన్ను శ్రీరంగధామ సమేతంబుగ నిజగర్భస్థలంబున నివసించునట్లు నాచేవరంబుఁగాంచెఁ గావున, నిప్ప డిటు నివసింపవలసివచ్చె, విభీషణా! ఇఁకనీవు లంకా పురికేగి సకల సామ్రాజ్య భోగంబు లనుభవింపుచు సుఖంబుగనుండుమనినుడువ నద్దశవదనానుజుండతి దీనా ననుండై చింతిల్లుచు - స్వామీ! మిమ్ములవిడిచి నేబో నోప. తారుర్లారేని లంకేల రాజ్యంబేల నాకు సర్వం బును మీపాదపద్మంబులే వేఱొండెద్దియు లేదని పందురి లుచుఁ జదికిలఁబడిన నారంగేశ్వరుం డాదరా యత్తచి త్తుండై యాతనింజేరఁదిగిసి—వత్సా! నీవు జింతిలవల దు. కల్పావసానకాలంబున ననుంజేరం గలవాఁడవని ధైర్యంబు సెప్పి వీడ్కొలుపుటయు నారక్కసిరాయని తమ్ముండేమియు ననలోడి నేలంబడి జోహారుసలిపి సిరం గజేని యడుగు దమ్ములఁ దనతలపైఁ గైజేసికొని చో

ర్కుచు, నెట్టకేలకుఁ దెంపువాటించి మంతురులతోఁగూడంగలసి కదలి తనదు పట్నపుంద్రోవంజనియె. అనంతరం బారంగ నాయకుండు చోళదేశాధీశ పరంపరాపూజితుండై సకలజనులకు మోక్షంబు నొసంగుచునుభయ కావేరీమధ్య చంద్రపుష్కరణీ తటంబున నాటంగోలె నివసించియున్నవాడు. మహాత్మా! అట్టి శ్రీరంగశాయి నీకలందోచి నీకిట్టి కైంకర్యంబు నియమించుట పరమానురాగ విశేషంబునంగాదే—అని కందాడ అణ్ణాగారు విన్నవింపఁ దత్కథాసుధా ధారాపతనంబు మనంబున కానంద దాయకంబగుడు, నవ్వేంకటాద్రిస్వామి చంచుకిత గాత్రుండును హర్షబాష్ప నేత్రుండునునై శ్రీమద్భగవదనుభవాయత్తచిత్తుండై యటంగొన్ని దినంబులుండి యఖిలభాగవతసదాచార్యుల యనుజ్ఞఁగొని బయిలువెడలి సిరులకు నెలవగుచెన్నపురికే తెంచి నిజకైంకర్య పరిపూర్తికి సకలవిధ ప్రయత్నంబులు సేయందొడంగె..

ఇట్లేతత్కైంకర్యావేశులై ప్రవర్తిల్లుచుఁ జెన్నపురిని సంచరింపుచురాగా, నప్పటిధనికులిమ్మహాత్ముఁడు తమతమ గృహంబులకెట్టినంత నే పదులునునూర్లును వేలునునిచ్చువారునై భగవత్కైంకర్యంబునం దన్వయించి కృతార్థులైమనిరి. ఇవ్విధంబున మనస్వామివారికి ధనికులెల్లరు

ధనంబొసంగుచుండ, నదేమిరొక్కవయని - పడవ్రు పల్లవాధరులు తామును భగవద్దాసుకాంద్రగుటఁ దమఁ బ్రాపించు వైశికుల శృంగార చమత్కారాదులనెఱపి మె ప్పించి యార్జించి చేకరించి యుంచిన నానావిధమణులను నేత్రక్యైంకర్యార్థంబు స్వామిపారికొసంగి సాగిలఁబడి మ్రొక్కి విదళితపాపపటలులై తేజరిల్లిరి. శ్రీవేంకటాద్రి స్వామివారివ్వాడుపున విడిముడియుఁ బసిండియుఁ రతనము లును చేకరించి వైరముడినిం జేయింపుచురాఁగా నమ్ము కుటవు నడిమికి సరియగు నొకమరకతంబు గావలసె వచ్చిన నద్దానికై పట్టణంబంతయు నెవ్వదకి యెంతరొక్క మైననిచ్చికొనవలయునని ప్రయత్నించినను నదియెందు నుదొరకమి నత్యంత చింతాకులస్వాంతులై, పరితపించు చుండఁ బాజగస్నాటకసూత్రధారి యాతనికలందోఁచి - సాధుజనాగ్రేసరా! నీవామరకతమణికై ప్రయాసపడ నక్కఱలేదు. దీనికిసరియైన మరకతము బంగాళదేశమున మధ్భక్తుండు మాధవదాసునియొద్దనున్నయది. అయ్యె ది యాతనితాతలతరంబుననుండి యినుపపెట్టియయందు భద్రపఱుపఁబడియున్నది. దానికై తగుప్రయత్నంబునేసి తివేని నీకతిసులభమ్ముగ నదిలభించును నని పలికియంత ర్హితుండయ్యె. అంత స్వాములవారు మేల్కాంచి సంతో షితస్వాంతులై తనకత్యంతప్రియుండును భగవద్భక్తుండు

నునగు కాశీదాసునకెఱుకజేయ నాతండాశ్చర్యమొంది యాసంగతిని నప్పుడు చెన్నపురంబుననుండిన ప్రభువులగు - షరీఫ్, వేంకటస్వామినాయఁడుగారు - అప్పాసామిరాజుగారు - మణవాళనాయఁడుగారు మున్నగు వారికిఁ దెలియపరుప వారును విస్మయమానసులై యందఱుంగూడి శ్రీరంగనాథుండానతిచ్చిన గుఱుతులవిధంబంతయును మరకతపు పరిమాణంబును విశదముగ నొక జాబున వ్రాయించి బంగాళా దేశనివాసియగు నామాధవదాసునకుఁ బనిపిరి. ఆయుత్తరం బటు తపాలాద్వారా పోయి మాధవదాసుని కరాంబుజంబుల నలంకరింప నాతండును దానివిప్పి చదివి యేమియుందోఁపక మఱల మఱలఁజదివి— ఏమి యీయాశ్చర్యము— నాకుఁ దెలియని యొక మరకతము నాయొద్దనున్నదట— శ్రీరంగనాథుం డానతిచ్చెనట— మఱి భగవత్కైంకర్యమునకట— ఇది యేటివిచిత్రము— అని బిఱ్ఱున నాపెట్టియం దెప్పించి పెక్కు చిన్న చిన్న మూటలుగఁ గట్టియున్న మణులను విప్పించి జాబున వ్రాసియున్న గుఱుతుప్రకారమా మరకతపుమణిని గని పెట్టి దానిం దిలకించి— దీనిని మా పెద్దలెవరు సంపాదించియుందురో యని మనంబున భ్రమంబును భయంబును హర్షంబును ముప్పిరిగొన నావిషయం మునంత నచ్చటి పెద్దలకుఁ దెలియజేయ వారును నామర

కతమునుజూచి—అబ్బురపడి—యింతటిమణి యిప్పుడు దొరకుటరుదు. దొరకెనా, వేలతరబడి విత్తమునకు విలువఁ గలిగియుండు, ఇదిమీపెద్దలు శ్రీరంగనాయకుని రత్నమకుటపు నాయకమణిగానెత్తి యుంచిరి కాబోలు. ఇప్పుడాతండు దీని దెప్పించుకొంచున్నవాడు. మాటలేల దీనిం దక్షిణంబు బంగీద్వారా శ్రీవేంకటాద్రిస్వామివారికింబంపి మఱి వేరుపనింజూడుమనిపలుక—నమ్మాధవదాసుండప్పుడె దాని బంగీద్వారా చెన్నపట్నమునకు బంపివేసెను. అంతటనాపచ్చ చెన్నపురికి బంగీద్వారా శ్రీ వేంకటాద్రిస్వామి వారిం జేరెను. ఇట్లాపాండియక్కా కొంచెయను మకుటంబును

యంపుచుండు సమయాన మనగురువులవారి సంబంధములగుంగొన్ని విచిత్రములు జరిగినయవి. అందునొకటి రెంటిని నిటవ్రాసెద. చెన్నపట్టణము కృష్ణమనాయని యగ్రహారము వీథిని నొక భూమీసురునందనను బ్రహ్మరాక్షస్సుపట్టి బాధింపుచుండ నా తలోదరి తలిదండ్రులెందఱో మాంత్రికులకుఁ జూపినను నది ప్రయోజనంబు లేకుండఁగఁ దుదకునెవరెవరో మనస్వామివారిం బ్రార్థింపుండని చెప్ప, నాచిన్నదానితండ్రి వేంకటాద్రిగురువర్యు పదపద్మంబులవ్రాలి తన యుపద్రవంబును దెలిపికొని దుఃఖింప వారును గరుణించి తీర్థముఁ దులసియునొసంగి-

ఇది శ్రీదేవరాజమూర్తి పాదతీర్థంబు దీని నీపుత్రికకున్నొసం
గుమని వీడ్కొలుప — నా బ్రాహ్మణుండు వేవేగనింటి
కింజని కూతురికి నాప్రసాదం బివ్వఁబోగ నాపడంతుక
దానింగొనక సణువిడె. అంత బంధువులందఱు నమ్మగు
వఁబట్టుకొనివచ్చి బలవంతముగ నోటంబోయ నాసతియు
నోడలెఱుంగక నేలంగొంత సేపుపడియుండి లేచి తెలివిగఁ
బ్రవర్తిల్లసాగె. అంతటనుండి యమ్మత్తకాశిని పుట్టినింటి
కిని జొచ్చినింటికిని మెచ్చుగ నడుచుకొనుచుఁ బుత్రాది
సకల సంపదలంగలిగి మిక్కిలి వన్నెకెక్కె. ఆహా ?
మహస్వాములవారి మాహాత్మ్యం బేమనికొనియాడవచ్చు?
మఱియొకటివినుండు —

ఒకనాడు స్వామివారు కైంకర్యార్థంబు తిరిగితిరిగి
యెచ్చటను దననియమనముచొప్పున విడిముడి దొరకమి
నెండను గడుబడలిపోలుచుబోవుచుండ నాతనిమిత్రుండు
అప్పాసామిరాజువారు, మార్గంబునసంధించి గొడుగుఁ
బట్టుకొని తోడనగొనిపోయి యొకచోట ధనంబొసం
గఁజేసి నిజేచ్ఛంజనియె. అంత వేంకటాద్రిస్వామివారు
నాడేకాదశియగుట వాడుకచొప్పున నారేయి భజనసే
యుటకునై అప్పాసామిరాజు గృహంబునకుంజనియె.
అట్లు స్వాములువారే తేర నత్యంత జ్వరంబుతో బాధ
పడుచుండు అప్పాసామిరాజు వారిపాదపద్మంబులంబడి

స్వామీ ! మిమ్ముల నేడు సేవించితి—ఇంక యీ పాదుజ్వరముతో లంగఁగలదు— పాల్గురోజులనుండి నేను బడు బాధనింతంతయని చెప్పితీరదన, నా మహాత్ముండు విని యబ్బురపడి నిబ్బరుఁడై— ఏమి యీవిచిత్రము— నేడు మధ్యాహ్నము నాయొద్దఁజేరి కైంకర్యనియమనమును బరిపూర్తిఁజేయించినది నీవుకావ—అని జరిగినవృత్తాంతమును నాతనికి వినుపించి—ఇది శ్రీరంగనిమాయ యని మనంబున నాదివ్యపురుషునిస్మరించి, దేవదేవా ! మహాపాపియైుదుచ్చుండునునగు నీయా సేవకునికి నిట్లుప్రచ్ఛన్నవేషంబున నపచారహేతుకకార్యంబు లొనర్పందగునే యని బహువిధంబులం దన్నునిందించుకొనుచు, నాభక్తవత్సలునిం బొగడుచు భజనచేసి యానందించె. అదివిని కనినవా రెల్ల రాశ్చర్యమొంది శ్రీ వేంకటాద్రిస్వామివారి మహత్త్వముఁ గొనియాడుచు నత్యంతవిరక్తిని వారినింజేరి సద్వృత్తిం బ్రవర్తిల్లి యుజ్జీవించిరి.

తదనంతరంబు శ్రీరంగనాథమకుటంబు పరిపూర్తియగుటయు శ్రీరంగంబునకుఁ బయనమై యత్యంతభద్రిమతో నాకిరీటంబును గొనిపోయి యటఁగడు వైభవంబుమీఱ శుభవాద్య ఘోషాదులు జెలంగ పరాశరభట్ట వ్యాస భట్టరాదిగాగల సదాచార్య వర్యులగోష్ఠి తోడనరానూ రేగింప నప్పుడు వజ్రవైడూర్య మరకత పద్మరాగాది

వివిధమణిధగద్ధగాయమాన మాననీయంబగు నామకుట రత్నంబు చూచువారి నయనతామరసంబుల నికసిల్లం జేయ మంగళారాత్రికములొసంగువారును బొరింబొరిం బొగడువారును వినోదించువారునునై భగవత్కైంకర్య కీర్తనాదులయం దీడుబడి క్షేమముంబొందిరి. ఇప్పగిది నప్పాండియర్ కొండేయను రత్నకిరీటంబును వేంచేపు చేసికొనిపోయి సన్నిధింబ్రవేశించి శ్రీరంగనాథుని శిరంబున నలంకరింపఁజేయించి సేవించి పరమానందాంతఃకరణుండై యద్దేవదేవుని యెట్టయెదుట భజనసేయుచు నిట్లు ప్రస్తుతించె.

పున్నాగవరాళి - ఆదితాళము.

పల్లవి.

నిన్నే కోరియున్నరారా-నీరదాకార॥　　నిన్నే

అనుపల్లవి.

నిన్నే నే కోరియున్న-పన్నగరాజశయన।
మన్నించిబ్రోవరా శ్రీ-మానినిచిత్తచోర॥　　నిన్నే॥

చరణములు.

కస్తూరితిలకముజారగా గటితటమునగన - కచేలముమెర
మస్తకమునదివ్యమాణిక్యమకుటము- [యగా।
శిస్తుగదాల్చిన శ్రీరంగరాజనే॥　　నిన్నే॥

రాకాసుధాకరాననా సర్వలోక-శోక మోహాబ్ధిశోషణా।
రాకయింపాక పరాకుజేసేవు నే-
నీకేమరులుకొంటి నీరజపత్రనేత్రా॥ నిన్నే॥

కావేరితీరవాసా కౌస్తుభభూష-కలితమోహనవేషా।
భావజజనకనీ పాదారవిందముల-
సేవేకోరితిపరమపావనాకారనే॥ నిన్నే॥

ఇట్లు నిరంతర శ్రీరంగశాయి సంకీర్తనానందైకలోలుండై తత్సన్నిధాన కైంకర్యంబులయందుఁ బ్రవర్తింపుచుండె.

అంతట నట వేంచేసియుండు భూనీళాదేవులకు రత్నమకుటంబుల నొసర్ప మనస్వాములవారికి మనంబువొడముటయుఁ జెన్నపురంబునకు నేతెంచి వలయువిత్తంబు సేకరించి మకుటద్వయంబుఁజేయించి కొనిపోయి యాలోకజననులకు సమర్పించి ధన్యుండై శ్రీరంగబున నివసించియుండె.

తర్వాత మఱి కొంతకాలంబునకు శ్రీరంగాధిపుండు మన వేంకటాద్రి గురువర్యుని స్వప్నంబున సాక్షాత్కరించి, ప్రపన్నతారకచంద్రమా-నీ విదివరకు మత్కైంకర్యపరతం బ్రవర్తిల్లి యనేక బద్ధుల మత్కీర్తన సేవార్చనాదులందన్వయింపఁజేయించి కృతార్థులగునట్లుచేసితివి.

ఇప్పుడు మఱియొక కైంకర్యమును నీవు చేకొనవలయు. మకరకంఠె యను నొక సుభూషణంబుఁ జేయించి మాకు సమర్పింపవలయు, నీకు సకలంబును సానుకూల్యంబగున ట్లొనర్చెద — నని పలికి యదృశ్యుండయ్యె. అంత భక్తవరుండు మేలుకాంచి శ్రీరంగని రూపసౌందర్యలావణ్య తారుణ్యాదులయందుఁ దగిలి యానందింపుచున్న వాఁడగుటఁ దద్విశ్లేషంబు నోర్వంజాలక జింతిల్లి మఱలఁ దెంపువాటించి శీఘ్రంబుగఁ గావేరికింజని స్నానాద్యనుష్ఠానంబులందీర్చుకొని కైంకర్య ప్రయత్నుండై యోచింపుచుండె. అట్లు శ్రీరంగశాయి వేంకటాద్రిస్వామి వారికి నియమించి, యా శ్రీరంగపురిని నివసించియుండు సీతారాం బైరాగియను నాతనికలందోఁచి — మత్పాదారవింద మరందపాన కుతూహలుండును, సాధుజనవిధేయ్యుండును, నగు వేంకటాద్రిభాగవతుఁడు మదీయాజ్ఞానిబద్ధుండై యొక యద్భుతభూషణంబు నాకుగా నొనరించువాఁడు, ఆతనికినీవు వేయిరూపాయలు సమర్పించి కృతార్థివగుమని పలికి మఱుఁగుపడియె. అంత నాబైరాగి నిదురలేచి తేమియుందోఁచక యనుష్ఠానంబులఁ దీర్చికొని వేయిరూపాయ లొసంగుటకు మనసురాక యైదు వందలరూపాయలు మాత్రముచేఁబట్టుకొని వేవేగ శ్రీవేంకటాద్రి గురువరుని మనికిపట్టునుంజేరి దండమర్పించి

రౌప్యముల నొసంగి జరిగిన వృత్తాంతమును వినిపించి నిజస్థానంబునకరిగె. పదంపడి యారాత్రి పరమేశ్వరుం డగు శ్రీరంగవిభుం డావైరాగిస్వప్నంబున మఱలంబ్రత్య క్షంబై—బళా రె—బాగుగాఁజేసితివి, నేను వేయిరూపా యలొసంగుమని నియమింప నైదునూర్లుమాత్రంబిచ్చి వచ్చితివి. ఔరా! నీసాహసంబు—లోభత్వము నాయొ ద్దనేకనుపరచితివి — అని వచించి యదృశ్యుండగుడు నావైరాగి మేల్కాంచి కడుభయంపడి వడవడవడం కుచు బిఱీన మఱి యైదువందలరూపాయలం జేకొని యతిత్వరితగతింజని వేంకటాద్రిస్వామి కొసంగి నడచిన వృత్తాంతమునుదెల్పి యతని పాదతామరసంబులు తన శిరంబుస్పృశింప సాష్టాంగ దండముసమర్పించి భాగవ తాభిమానంబునొంది పనివినిరె.

తర్వాత మోనస్వాములవారు సిరులకునెలవగు చెన్న పురింజేరి యథావిధిని దినమ్ము పదిరూపాయలు చొప్పు న నార్జించి కావలసినంత ధనంబు సేకరించి శ్రీరంగనాథు నియమనప్రకారము మకరకంటె యను భూషణంబును జేయింపుచుండగా—నెల్లూరునాథుండగు 'నుత్తర రంగ నాథుండు వేంకటాద్రిస్వాములవారి కలయందేతెంచి— భక్తుఁడా! ఉత్తరపినాకిని నలరారు మత్సన్నిధానంబో కింత శిథిలంబైయున్నయది. అద్దానినుద్ధారణంబు సేయు

పాటివాఁడు నీవొక్కరుండవుం దక్క మఱి యొక్కఁడు లేమి నయ్యాదియు నీకు నియమించుచున్నట్లయ్యె. అని పలికి మఱుంగుపడుటయు, నంత నమ్మహానుభావుండు తత్కైంకర్యంబుఁ బరిపూర్తిఁ జేయందొరఁకొన్ని ధనం బార్జించి సింహపురికిం జని తత్ప్రాసాదం బచ్చటచ్చట జీర్ణించియుండ నద్దానిం జక్కఁగఁ గట్టించి యట విమానమునకు నైదుశిఖరంబులు చేయించి బంగారుపూతఁ బూయించి వాటిని స్థాపించి మఱి సంప్రోక్షణాదిక కార్యంబుల నొనరించి తత్పురిన్విడిచి మఱల చెన్నపురిం జేరి శ్రీరంగనిమకరికంటెను సంపూర్తి చేయించుచుండ—తిరువడందెనాథునియానతిని తత్సన్నిధాన జీర్ణోద్ధారణార్థం బర్థంబు సంగ్రహించి తనప్రియశిష్యులం గొందఱిని నాస్థలంబున కనిపి తత్కైంకర్యంబు నెరవేర్పింపఁజేసి, యంతటం దాను దద్దివ్యదేశంబున కరిగి సంప్రోక్షణాది కార్యంబులనడపి, మఱి మహాబలిపురంబుఁ బ్రవేశించి యట స్థలశయనుగనులలర సేవించి యనుభవించి వేవేగఁ జెన్నపురముఁ జేరి యతి త్వరితముగ మకరికంటెను బూర్తిం జేయించిరి.

ఆసుభూషణంబు పనితీరిన తరువాత నరువదివేలరూపాయలకు మదింపుగలిగియుండె, ఆహా! ఇట్లు వేలకొలంది ధనం బార్జించుటకుం గాని—యంతటి కైంకర్యంబులకుం బూని నెరవేర్చుటకుం గాని— యెవ్వరికి సాధ్యము.

ఇట్టి మహానుభావుండు మున్నెన్నఁడుంగాని— మఱి ముందుకుంగాని–యుండఁడు, మఱియుండఁబోఁడు. మఱి యిప్పటివారొక్క కొందఱి కైంకర్యంబుల నందఱెఱింగి నయదియే కదా. గౌరవార్థంబు కొంత—పొట్టకూటికిఁ గొంతగానున్నవి. అదియటుండనిండు. మన శ్రీ వేంకటాద్రిస్వామి వారట్లు మకరకంఠెను జేయించి శుభముహూర్తంబున మంగళవాద్యములతోఁ బురంబు చుట్టు వేడుక మీఱఁ దద్భూషణంబును వేంచేపు జేయుటయు జనులెల్లరు వినూతనమణులచేఁ బ్రజ్వరిల్లు నాభూషణంబును విలోకించి కళ్యాణనీరాంజనాదుల నొసంగువారును ఫలశర్కరాదుల సమర్పించువారునునై వినుతింపుచు నానందించిరి. తర్వాత నయ్యాభరణంబును భద్రముగ శ్రీరంగమునకుఁగొనిపోయి యచ్చట శ్రీవైష్ణవబృందంబు వెంటనంటిరాఁగొ శైలకు మహావైభవముతోఁ దీసుకొని వెళ్లి శ్రీరంగేశున కర్పించి యానందింపుచుఁ దంబూరమీటుచుఁ గరతాళంబుల వేయుచు నానాగళయాను నిట్లుస్తుతిసలిపె.

కమాసు - ఆదితాళము.

పల్లవి.

శ్రీహరేమురారే శౌరే-చేకొనవేర॥ శ్రీహ॥

అనుపల్లవి.

మోహనసుందరాకార-మునిజనచిత్తసంచార॥ శ్రీహ॥

చరణములు.

ఫణిరాజమృదుశయనా భక్తజీవనా-పరమపురుష వామనా।
జననమరణముల నే-జాడ్యము చేఁబడజాలక-
శరణనిమిము వేడుకొంటి చాల నేనమ్మకయుంటి॥ శ్రీహ॥
కనకరుచిరచేలా-కరుణాలవాలా-కరివరపరిపాలశీలా।
వినయముతో మీపాదార-విందములె మనములోన-
ధనమనినమ్ముకయుంటి-తడవు సేయనొద్దంటి॥ శ్రీహ॥
కరిభూమిధరశరణా-కౌస్తుభాభరణా-వరదసుందరవదనా।
అరమరసేయక బ్రోచె-బిరుదుగలదొరవనుచు।
నాశ్రయించితియిల-సద్గుణజాలా॥ శ్రీహ॥

అంతట మున్ను తాను శ్రీకరిగిరివరదునికి సమర్పింపుచువచ్చినరీతిగా శ్రీచందనాదుల నిట శ్రీరంగేశునకు నర్పించుచుండె. పదంపడి తిరుమాల్ వడయును నతిరస పణ్యారంబును బ్రతిదినంబును దేవున కారగింపు చేయునట్లొనరించి తత్కైంకర్యంబు స్థిరంబుగ నడచుటకునై నాలుగు వేల రూపాయల కొక నేలంగొని సమర్పించె. ఇట్లనేక విధకైంకర్యంబులం జేయుచు శ్రీనారాయణసేవా పరాయణాత్మ పరవశుండై దేహయాత్ర మఱచియుండ నచ్చటి భాగవతులతని భగవద్భక్తిరసైక లోలత్వంబు నెఱింగి యాతనికిఁ బ్రతిదినంబును బ్రసాదంబొసంగుచు కాచియుండిరి. మఱియుఁ దత్సనిధానాధికారులు మన స్వామివారికి

రాత్రులయందు ప్రసాదంబొసగు నటులఁ బరిచారకులకు నాజ్ఞనిడ వారును భయభక్తులతో నట్లొనరించుచుండిరి. పిదప నొక్కనాటిరాతిరి శ్రీరంగనాయకీమనోహర గానలోలుండై భజనజేసిచేసి యలసిసొలసి పైమఱచి యొక మంటపంబునబరుండిన,దినంబునుబ్రసాదంబునొసంగుబ్రాహ్మణుండు స్వామివారికింగాను వేచియుండి యెంతసేపటికిని రాకుండుటంజేసి యాతండునిద్రించె. అంత శ్రీరంగశాయి యాపరిచారకుని కలందోఁచి—వేంకటాద్రిభాగవతునకెప్పటిచొప్పున బ్రసాదంబొసంగక యిట్లు మఱచి నిద్రింపవచ్చునే యని పలుక నప్పాఱుండు దిగులొంది మేల్కొని గడగడవడంకుచు నతిత్వరితముగఁ బ్రసాదంబుగొని యక్కోవెలనంతయు న్వెదకి వెదకి యొకమూల నొడ తెఱుంగక తంబూర కరతాళాదు లందందఁ బడియుండ నిద్రించు శ్రీవేంకటాద్రిస్వామినింగాంచి మేలుకొలిపి జరిగిన వృత్తాంతమును దెల్పి పసాదంబిడి క్షమంబొంది పనివినియె. అబ్బా! మన స్వామివారి ప్రభావం బేమనియెన్న వచ్చు—మఱి చెప్పవచ్చు.

ఇవ్విధంబున నిరంతర భగవద్భక్తి రసైకలోలుండై యుండ నొకరేయి శ్రీరంగనాథమనోహారిణి శ్రీరంగనాయకి మనవేంకటాద్రిగురువరు స్వప్నంబున బొడగట్టి ముద్దులు గులుకు పలుకులు చెలఁగనిట్టులనియె—వత్సా!

నొక కిరీటమనియును శిరోభూషణంబును జేయింప వలయు. ఈకైంకర్యంబునందు నీకు శ్రమంబేమియుం బొరయక నతిసులభముగ నెరవేరునట్లు ప్రసాదించెద. నీవు తత్కైంకర్యనిర్వాహకత్వంబునకు కారణమాత్రంబుగం బూనుకొన వలయునని నియమించి యదృశ్యుఁ డయ్యె. తర్వాత మనస్వాములవారు వాకలను భాగవతులకుం దెలియఁజేసి బంగారముతో నొమ్మెచ్చునొకటిజేయించి దాని కిందగినరత్నంబులు సంపాదించుటకై యోచింపుచుండ, నప్పుడుత్సవార్థంబు శ్రీరంగంబునకు వేంచేసియుండిన శ్రీమాన్ గోవర్థనగిరి - రంగాచార్యులవారింగాంచి, వీరు దీనికర్హులని తలంచి— ఆచార్యవర్యా! శ్రీరమా వధూటి నన్నొక రాజముడి యను శిరోభూషణంబును జేయించి సమర్పింపుమని నియమించె. దానికినొమ్మెచ్చు మాత్రము చేసినైనది. ఇఁక నవరత్నంబులు పొదిగింపవలయు, మీరీకైంకర్యంబు నెరవేర్ప వలయునని ప్రార్థించి యొమ్మెచ్చునాతని చేతికి నొసంగిన, నప్పరమాచార్యుండున్న—ధన్యోస్మి యనుచు దానిం బుచ్చుకొని కన్నుల నొత్తికొని తన ప్రియశిష్యుండును శ్రీమంతుడును నగు శ్రీరాధాకృష్ణులవారి చేతికొసంగెను. వారును నేతత్కైంకర్యపరిపూర్తికియ్యకొని శ్రీరంగబునందు గొన్నిదివసంబులుండి నిజదేశంబునకుం బోవునపుడా యొమ్మెచ్చును దీసుకొనివెళ్లిరి.

తరువాత్వ కొంతకాలంబునకు వేంకటాద్రిస్వామివారికి దివ్యదేశంబుల సేవించు వేడ్కగలిగి బయిలువెడలి కావేరీతీరంబునం జెలంగు నుత్తమర్ సన్నిధికరిగి యచ్ప్రాసాదమచ్చటచ్చట శిథిలంబైయున్న దానిం గట్టించి యుత్సవాదులెప్పటి చొప్పున జరుగునట్లొనరించి, యందుండి తరలి తిరువళ్లరై తిరువుఱైయూర్ తిరువిణ్ణనగరాది దివ్య తిరుపతులం బ్రవేశించి యక్కడక్కడ వేంచేసియుండు శ్రీమన్నారాయణ దివ్యావతారంబులసేవించి యానందింపుచుం జనిచని యొకచో నిద్రింపఁగ తిరుమాలిరుంజోలై నాథుండు కళ్లళగరు స్వప్నంబునందోఁచి యదృశ్యుఁడగుటయు నందుండి వెడలి వేవేగమథురకుంజని వైగయందు మజ్జనంబాడి యనుష్ఠానములందీర్చుకొని తిరుమాలిరుంజోలై యను దివ్యదేశంబునకు వేంచేసి తదధినాథుం గళ్లళగరు సుందరమూర్తిని గనులలర సేవించి భావించి యానందింపుచుఁ దంబూరకరతాళంబులు పరిఢవిల్ల భజనసేయుచు నిట్లుస్తుతియించె.

భైరవి - అటతాళము.

పల్లవి.

ఆశనీపై యమరియున్న దిసుందరరాజా॥

అనుపల్లవి.

ఆశనీపైయమరియున్న ది-దోసములెన్నకనన్ను-
వాసిగకరుణించుపనగి-రీశసుందరేశశ్రీశ॥ ఆశ॥

చరణములు.

కాసుచేయనిఖలులకెల్ల-దోసిలొగ్గి వేసారితి।
శేషశయననామీఁద-లేశమైనదయరాదా॥ ఆశ॥

దాసజనులకెల్లమున్ను-ధనములొసఁగినావటంచు।
భాసురంబైనట్టిపలుకులు-పలుమఱునావీనులవిని॥ఆ॥

సోమచ్ఛందసౌధముఘన-హేమభూమిధరమువలె।
ప్రేమతోఁగావింతువని-నేమముతోడుతనమ్మి॥ ఆశ॥

ఇప్పగిదివినుతించి తత్సన్నిధానంబున హేమమయవిమానంబొండుజీర్ణించియుండ నద్దానిం జక్కజేయ మనంబొడముటయు నాదేశపుధనికులరావించి తత్కైంకర్యంబునందన్వయించి యుజ్జీవింపుఁడని హితోపదేశంబుఁజేయవారును వల్లెయని నానావిధంబులుగ ధనంబార్జించి స్వామివారికడఁజేర్చుచురా, నాధీరాత్ముండు నాకైంకర్యంబునుజరుపఁబూనుకొని చేయింపుచుండ, నొకయధముండువారినిబరిహసింపుచు నక్కార్యంబును నిరోధింప నమ్మహానుభావుండీకతానట నుండుటతగదనియెంచి యటునుండి తరలి శ్రీరంగనగరంబునకు వేంచేసి యెప్పటియెట్ల భగవద్ధ్యానరసైకలోలుండై యుండె.

ఇట్లు పదియాఱవయేటనుండి భగవద్భజనకుతూహలాంతఃకరణుండై నిజదేశంబువదలి పుణ్యక్షేత్రంబులంబ్రవేశించి శ్రీవాసుదేవాజ్ఞానువర్తియై సకలజనోజ్జీవ

నార్థంబనేక కైంకర్యంబుల వేలకొలందిధనంబు సేకరించి పరిపూర్తిచేయించి యలసి సొలసి ముదిమి ప్రాప్తంబగుటయు నికనట్టిదిట్ట కర్జంబులనెట్టుకొని సేయుటకు బలంబుజాలక చాలయున్నస్సి, యత్యాశ్రమంబుఁ జేకొనదలంచి నిత్యభగవద్భజనోపకరణంబులగు తంబూర కరతాళాదులఁ దన శిష్యుండును భగవద్భక్తుండును నగు దేవేంద్రపురపు నారాయణదాసుచేతి కొసంగి—గెంటా. రామానుజదాసు మున్నగుమదీయ శిష్యవర్గంబుతోఁగలిసి మత్కృతలను నిత్యంబును బాడుచు భజనసేయుచు వర్తింపుఁడని వాకృచ్చి— శ్రీరంగంబున నివసించి యుండు శ్రీరంగనారాయణ జియ్యరు నాశ్రయించి తన కోర్కెఁదెలుప నప్పరమహంసుండు మన శ్రీవేంకటాద్రి స్వామివారికి సంప్రదాయ ప్రకారము మంత్రమంత్రార్థాదులబోధించి న్యాసవిద్యనుపదేశించి, "తిరువేంగడ రామానుజజియ్యా" రనుదాస్య నామంబిడి వీడ్కొలుపుటయు నమ్మహానుభావుండాత్మ గుణంబులు విరాజిలుచుండ శ్రీయిందిరారమణ చరణ మనన శీలుండై యుండె. పదంపడి శ్రీరంగనాయకీసతీమతల్లికి రాత్రిపూట నేమియు నారగింపు లేకుండుట తన మనంబున కొక కొఱంతగనుండ నాలోకమాతకు అరవణప్రసాదంబు రేయినినారగింపొనరించు నట్లు కోవెల యధికారులకు నియమింపవారునునట్లొనర్పందొడంగిరి.

తదనంతరంబు తిరుమాలిరుంజోలై దేశంబున్ననుండి కొందఱు భాగవతులు మన పరమయోగి కడకరుదెంచి యాతని యడుగులంబడి—యతివరేణ్యా! మున్ను మీకైంకర్యంబును విఘాతంబుగావించి పరిహసించిన కుటిలుండిపుడు కడునిడుములం గుడుచుచున్నవాఁడు, తాము మాదేశంబునకు దయచేసి యేతత్కైంకర్యంబును బరిపూర్తిచేయించి మమ్ముఁ గృపావీక్షణంబులఁ గటాక్షింపవలయు నని ప్రార్థించుటయు, నమ్మహాత్ముండు—ఇట్టికార్యంబు లిఁకమీఁదు నెరవేర్చుటకు నాకు శక్తి చాలదు, కడు బలహీనుడనైయున్నవాఁడ. మీరు మిగుల భక్తిశ్రద్ధలతో నేతత్కైంకర్యమును నెరవేర్చి కృతార్థులరగుఁడు—అని పలికిన వారత్యంత చింతాకులస్వాంతులై స్వామివారి పాదతామరసంబులపై వ్రాలి లేవకున్న నమ్మహానుభావుండు వారితోఁగూడ వచ్చుటకియ్యకొని యద్దేశంబునకు వేంచేసి కళ్ళళగరు సన్నిధాన కాంచనవిమాన కైంకర్యమును జక్కఁగ నెరవేర్చి మఱల శ్రీరంగంబునకు విచ్చేసి సుఖంబుండె.

తర్వాత కొండొక కాలంబునకుఁ దనకు నానాటికిం దనువుకృశించుచు డెబ్బదియేఁడులు దాపించుటయు నిఁక బహుకాలంబు జీవించియుండ లేమని యెఱింగి సిరంగరాణికిఁదాఁ జేయింపఁ బూనుకొన్న రాజముడి శిరోభూషణంబును శ్రీగోవర్ధనగిరి - రంగాచార్యులవారి శిష్యుండు

శ్రీరాధాకృష్ణులవారు పరిపూర్తి చేయించి పంపుటకై తమ దేశంబునకుఁ గొనిపోయి యున్నవారగుటఁ దక్షిణంబ యద్ధానిం బంపవలయునని యొకపురోణి అరయర్లచే వ్రాయించి వారికింబంపిరి. దానికిం బ్రత్యుత్తరంబేమియు రాకుండుటచే నిజశారీరతత్త్వంబు నూహించి యే సమయంబున నెట్లుండునోయని త్వరపడి యాశిరోభూషణంబుఁ దెచ్చుటకై యొక బ్రాహ్మణుని బృందావనంబునకుఁ బుత్తెంచిరి. అతండు కొన్నిరోజులకటఁ జేరి శ్రీగోవర్ధనగిరి - రంగాచార్యులవారిని, శ్రీరాధాకృష్ణుల వారినింగాంచి వారికి మన శ్రీస్వాములవారి దేహస్థితిని దెలుప వారును నతిత్వరితగతి నారాజముడి శిరోభూషణంబును బరిపూర్తి చేయించి యెంతయు భద్రముతో శ్రీరంగపురవరంబునకుఁ బంపిరి. అంత నాసుభూషణం బిరువది దివసంబులకు శ్రీరంగనగరంబుఁ జేరగ నచ్చటి భాగవతులును నాచార్యవర్యులును తోడనరా శ్రీవేంకటాద్రిస్వామివారు తద్భూషణంబును నెదుర్కొనిపోయి మహావైభవంబుతో వేంచేపు చేయించుకొని వచ్చి రంగమందిరంబుఁ బ్రవేశించి శ్రీరంగనాయక మనోరంజనికి సమర్పించి కనులలర సేవించి యానందించె.

పదంపడి మన తిరువేంగడ రామానుజజియ్యరు వారి వ్విభూతిజార్ఢంబులనేమియునొల్లక పరమపదంబున నిత్య

సూరులతోఁ గలసి యానందింప నభిలషించి జాడ్యంబంగీ
కరించి శ్రీమాన్ పరాశరభట్టర్ వ్యాసభట్టర్ కందాడ
అణ్ణన్ మొదలగు మహాదాచార్య పురుషుల రావించి
వారల యథావిధి నర్చించి వారి శ్రీపాదతీర్థంబు స్వీకరించి
—భగవచ్చరణారవిందా శ్రితుండగు నీదాసుని నీబహుళ
సప్తమిని నిత్యవిభూతికి ననుపుండని ప్రార్థింప— అది విని
వారద్భుతంబంది యతనికడఁ బరిచర్యలు సలుపుచుఁగని
పెట్టియుండిరి. అంత నబ్బహుళసప్తమి నాఁడ స్నానానంతంబు
నిర్మలప్రదేశంబున నిశ్చలవృత్తి స్సుఖాసీనుండై శ్రీరంగ
నాథ చరణ కమల ధ్యాన పరాయణాత్ముండై యుండ
హార్ద్రుండగు శ్రీరంగేశుండతనిని సుషుమ్నా నాడీద్వారా
శిరః కపాలంబు భేదించి యర్చిరాది మార్గంబునంగొని
చని పరమపద ప్రాప్తునింజేసి, యంత నర్చకుల స్వాప్నం
బునందోఁచి— శ్రీవేంకటాద్రి చరమవిగ్రహంబును బ్రాచీ
న సంప్రదాయము చొప్పున బ్రహ్మమేధ సంస్కారంబొన
రింపవలయు— నని నుడివి యదృశ్యుండయ్యె. అంత
నయ్యాజ్ఞానువర్తులై శ్రీమాన్ - భట్టరు, కందాడ అణ్ణన్
మున్నగు నాచార్య వర్యులు సభక్తితో శ్రీవేంకటాద్రి
గురు సార్వభౌమునకుఁ జరమకార్యాదుల నిర్వర్తించి
బహుకాలంబుగ శ్రీరంగంబున నిలుపఁబడియున్న ఇయల్
మహోత్సవముం గూడ జరిపి యానందించిరి.

ఇట్లు శ్రీ వేంకటాద్రిస్వామివారు — అక్షయసంవత్సరంబున కృష్ణామండలమందు నల్లూరను నగ్రహారంబున జన్మించి శ్రీభద్రాచల కాంచి శ్రీరంగాది దివ్యదేశంబులం జరించి వేలకొలంది ధనంబార్జించి సకలలోకోజ్జీవనంబుగ ననేకకైంకర్యంబులొనరించి ధాతుసంవత్సర మాఘబహుళ సప్తమీ సోమవాసరంబున బరమపదంబు నలంకరించిరి.

క॥ శ్రీవేంకటాద్రిగురువర।
పావనచరితంబిది నెఱుబత్తియుం జదువన్।
కోవిదులచ్యుతపదంబున
శ్రీవర కైంకర్యనిత్యసిద్ధులుగా రే॥

మాలిని॥ సరసనుతచరిత్రా సత్యభామాకళత్రా।
నిరుపమశుభగాత్రా నీరజాతాక్షనేత్రా।
పరసముదయజైత్రా భక్తచిత్తాబ్జమిత్రా।
కురుకులవనచైత్రా గోపికాపాంగపాత్రా॥

క॥ ఇది శ్రీమత్కృష్ణాత్మజ।
పదాబ్జమననైకశీల ప్రాజ్ఞకటాక్షా।
స్పద రాజా రాయరచిత।
విదిత శ్రీ వేంకటాద్రివిమలచరితమా॥

శ్రీమాన్ తిరువేంగడరామానుజజియ్యర్ ప్రభావము

అను

శ్రీ వేంకటాద్రిస్వామి చరిత్రము

సంపూర్ణము.

ప్రకటన.

ఈ పుస్తకము వలయువారు చెన్నపట్టణము [illegible] శాలవీధి శమైదాగ్జీ ఎదుట శ్రీ వేంకటాద్రిస్వాములవారి మఠములో యుండు, కొ-తులసిదాసుగారి యొద్దనున్ను, గుజిలిలో గాజులవ్యాపారము చేయు ఉ-కృష్ణస్వామి శెట్టి యొద్దనున్ను వెలకు పుచ్చుకొనవచ్చును.

వేంకటాద్రిస్వామిచరిత్రము వచనకావ్యము గ్లేసు తిక్కు కాకితములో వేయించిన పుస్తకము ౧-కి. } ౦ [illegible]

పైచెప్పిన పుస్తకములో ఫొటగ్రాఫ్ పటము యుంచిన పుస్తకము ౧-కి. } ౦ [illegible]

తిన్నని కాకితముల పుస్తకము ౧-కి. ౦ [illegible]

శ్రీ వేంకటాద్రిస్వామి కీర్తనలు గ్లేసు తిక్కు కాకితములో వేయించిన పుస్తకము ౧-కి. } ౦ [illegible]

పైచెప్పిన పుస్తకములో ఫొటగ్రాఫ్ పటము యుంచిన పుస్తకము ౧-కి. } ౦ [illegible]

తిన్నని కాకితముల పుస్తకము ౧-కి. ౦ [illegible]

ఇట్లు,

కొ- తులసిదాసు.